f /manamnews
www.manamnews.com

# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
30-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 175
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, శుక్రవారం, తిథి : ద్వాదశి తె.02.42 వరకు, నక్షత్రం: విశాఖ, సా : 04.30 వరకు, వర్జ్యం: సా.07.59-09.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.25-09.17 వరకు, రాహుకాలం: ఉ.10.42-12.19 వరకు


## జెడ్డా అమెరికన్ కాన్సులేట్‌పై దాడి



ఇద్దరిని కాల్చివేసిన సాయుధదళాలు

వివరాలు.. 2లో

# వైసీపీకి ఓటమి భయం

- ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు
- వైసిపి తీరును విమర్శించిన బాబు
- ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు గుర్తించాం..
- ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తే వదిలేది లేదు
- జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రం గెలుస్తుంది
- ఓటర్ల జాబితాలో అవకతవకలపై చర్చ
- ముఖ్య నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబు సమావేశం



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ అక్రమంగా ఓట్లను తొలగిస్తోంది. ఓటరు జాబితా అక్రమాలపై నిరంతర పోరాటం చేయాలి. ఉద్దేశ పూర్వకంగా ఎవరు తప్పులు చేసినా వదిలే ప్రసక్తే లేదు. పార్టీ పరంగా చేపట్టిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ద్వారా 20 లక్షల దొంగ ఓట్లు ఉన్నట్లు గుర్తించాం. ఓటర్ల జాబితాలో అవకతవకలపై మరిన్ని ఆధారాలు సేకరించాలి

– చంద్రబాబు



**అమరావతి, జూన్ 29 (మనం న్యూస్) :** ఓటరు జాబితాలో అక్రమాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండి పోరాటం చేయాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు, టీడీపీ అనుకూల ఓట్ల తొలగింపు అంశాలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఓటమి భయంతో వైసీపీ ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడుతుందని, దానికోసం ఇప్పటి నుంచే కుట్రలు మొదలు పెట్టిందన్నారు. పార్టీ పరంగా జరుగుతున్న ఓటరు వెరిఫికేష్ప రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎలక్షన్ కమిటీ సభ్యులతో చంద్రబాబు పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు ఉన్నట్టు గుర్తించామని నేతలు తెలిపారు. వీటిపై చర్యలు కోరుతూ అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా వివరాలను ప్రధాన ఎన్నికల అధికారికి అందజేశామని చంద్రబాబుకు నేతలు వివరించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, దొంగ ఓట్లు నమోదు చేయడం, టీడీపీకి అనుకూలం అని భావించే వారి ఓట్లను తొలగించడం, ఒక బూత్‌లో ఓట్లను మరో బూత్‌కు బదలాయించడం వంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తాము కోరామని చెప్పారు. వైసీపీ దొంగ ఓట్లతో అక్రమాలకు పాల్పడుతూ.. ఆ బురదను తిరిగి టీడీపీకి అంటించే ప్రయత్నాలను గట్టిగా ఎండగట్టాలని చంద్రబాబు సూచించారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో ఓటరు వెరిఫికేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ..మిగతా 2లో



## కేబినెట్ విస్తరణ

రానున్న ఎన్నికలే లక్ష్యంగా మోడీ వ్యూహాలు
పార్టీని విజయతీరాలకు చేర్చేలా కీలక నిర్ణయాలు
ఆయా రాష్ట్రాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు
అర్ధరాత్రి నడ్డా, అమిత్ షాలతో అంతరంగిక చర్చలు
జులై 3న మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 29 :** త్వరలో కేంద్ర మంత్రివర్గంలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల (2023) నేపథ్యంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశమున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే జులై 3న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి భేటీ జరగనుండటం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లయింది. వచ్చే సోమవారం (జులై 3న) ప్రధాని మోదీ.. కేంద్ర మంత్రి మండలితో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీని సమరోత్సాహంతో ముందుకు నడిపేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సన్నాహాలు చేస్తున్నారు. ఆయన ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో బుధవారం రాత్రి చర్చలు ..మిగతా 2లో

### జూలై 8న తెలంగాణలో ప్రధాని పర్యటన

వరంగల్ సభకు బిజెపి సన్నాహాలు

వివరాలు.. 2లో



### రాహుల్ కాన్వాయ్ అడ్డగింత

మణిపూర్‌లో దారికి రాని పరిస్థితులు
తాజా హింసాత్మక ఘటనలో మరొకరు మృతి
పర్యటనను అడ్డుకున్న పోలీసులు
రాహుల్‌ను వెనక్కి తిప్పి పంపిన బలగాలు

2



### దేశాన్ని మతపరంగా విభజించే కుట్ర

ప్రధాని ఉమ్మడి పౌరస్మృతిపై స్టాలిన్ ఆగ్రహం

2

## పవన్ నిలకడ లేని మనిషి



యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు
యువత జాగ్రత్తగా ఉండాలి : అంబటి
యువగళానికి గళం లేదని విమర్శలు
కన్నా టిడిపిలో ఉంటాడో లేదో తేల్చుకోవాలి
టిడిపి బస్సు యాత్ర.. తుస్సు యాత్ర
మంత్రి అంబటి రాంబాబు

**పల్నాడు, జూన్ 29 (మనం న్యూస్):** తన ఆవేశంతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని, ఆయన నిలకడ లేని వ్యక్తి అని మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. అలాంటి వ్యక్తికి యువత మద్దతు పలకవద్దని పిలుపు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని అధికారం నుంచి దింపి మరెవరికో ఇవ్వాలని పవన్ అంటున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ పవన్ తీరును ఘాటుగగా విమర్శించారు. టీడీపీ బస్సు యాత్ర గురించి మాట్లాడుతూ.. అది తుస్సు యాత్ర అని కొట్టిపారేశారు. అక్కడ జనాలు లేరని, కనీసం టీడీపీ కార్యకర్తలు కూడా బస్సు యాత్రకు రాలేదని ఎద్దేవా చేశారు. కన్నా లక్ష్మీ నారాయణ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ ను కూడా ఎద్దేవా చేశారు. అసలు ఆయన టీడీపీలో ఉంటారో లేదో డౌట్ అని, అసలు ఛాలెంజ్ లు చేసే అర్హత అనేది ఆయనకు లేదని స్పష్టం చేశారు. సత్తెనపల్లికి టీడీపీ ఇన్‌ఛార్జి అయిన కన్నా లక్ష్మి నారాయణకు తాను మూడు సవాళ్లు విసురుతున్నానని అన్నారు. వంగవీటి మోహన రంగారావుని హతమార్చింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ విషయం తెలిసి కూడా చెప్పకపోతే నీ రాజకీయ భవిష్యత్తు సున్నా అవుతుందని అన్నారు. నిన్ను చంపడానికి ప్రయత్నించింది ఎవరో కూడా చెప్పాలని సవాలు విసిరారు. చివరిదాకా చంద్రన్న వెంట ఉంటావా? లేక పారిపోతావా అని ప్రశ్నించారు. పైగా అసలు సత్తెనపల్లిలో చివరిదాకా ఉండి పోటీ చేస్తావా? లేక పారిపోతావా? అని నిలదీశారు. ముందు వీటికి సమాధానాలు చెప్పాలని డిమాండ్ ..మిగతా 2లో

## నవరత్నాల బాగోతం

ఇచ్చిన హామీలు గాలికొదిలేసి అబద్ధాల ప్రచారం
'ప్రకాశించని నవరత్నాలు-జగన్ మోసపు లీలలు'
పేరిట టీడీపీ వాస్తవపత్రం
99శాతం అమలు చేశామంటూ గొప్పలు
పదిశాతం కూడా అమలుకు నోచుకోలేదు
జగన్ గాలికి వదిలేసిన
హామీలంటూ టిడిపి పుస్తకం
టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



**అమరావతి, జూన్ 29 (మనం న్యూస్):** ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన సిఎం జగన్ అంటూ టిడిపి మండిపడింది. 99శాతం నెరవేర్చామంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించింది. చెప్పిన మేరకు చేయని హామీలు 39 ఉన్నాయంటూ గురువారం టీడీపీ ఓ పుస్తకాన్ని విడుదల చేసింది. ప్రకాశించని నవరత్నాలు... జగన్ రెడ్డి మోసపు లీలలు పేరుతో తెలుగుదేశం వాస్తవ పత్రాన్ని విడుదల చేసింది. నవరత్నాల పేరుతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తొమ్మిదైతే... వాటికింద 40 హామీలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ పేర్కొంది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశామంటూ వైసీపీ చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన హామీలు 10 శాతం మాత్రమే అని.. తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మోసగిస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా కింద రూ.13500 ఇస్తానని చెప్పి ఇచ్చేది రూ.7500 మాత్రమే అని తెలిపారు. రైతు భరోసా కింద 12 హామీలు ఇస్తే ఒక్కటీ అమలు కాలేదని మండిపడ్డారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఇచ్చిన 8 హామీల్లో 8 అమలుకాలేదని అన్నారు. ఫించన్ల పెంపు కింద ఇచ్చిన మూడు హామీల్లో రెండు అమలుకాలేదని తెలిపారు. అలాగే అమ్మఒడి కింద ఇచ్చిన రెండు హామీల్లో రెండూ అమలు కాలేదని.. పేదలందరికీ ఇళ్లు పేరిట ఇచ్చిన ఐదు హామీల్లో ఒక్కటీ ..మిగతా 2లో

## విశాఖలో కిడ్నాప్‌ల కలకలం



రియల్టర్ శ్రీనివాస్ దంపతుల కిడ్నాప్
పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
ఆర్థిక లావాదేవీల్లో వివాదాల వల్లే దంపతుల కిడ్నాప్: విశాఖ సీపీ

వివరాలు.. 2లో

## విద్యలో పాత విధానాన్ని తీసుకొస్తాం



టిడిపి హయాంలో 8లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
అధికారంలోకి రాగానే
మళ్లీ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం: లోకేష్
యువతకు ఉపాధి దొరకాలంటే టీడీపీ రావాలి
విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం
జగన్ మామ.. కంసమామ అయిపోయారు
యువతతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేశ్ వెల్లడి

**నెల్లూరు, జూన్ 29 (మనం న్యూస్):** టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 8 లక్షల ఉద్యోగాలు ఇచ్చిందని, మళ్లీ అధికారంలోకి రాగానే జాబ్ కాలెండర్ తెస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే కంపెనీలు తీసుకొస్తామని, వాటి ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న ఆయన యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో పాత విధానాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో చాలా డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలు ఉండేవని.. ఇపుడు అన్ని మూసేసారని.. అవన్నీ మరలా ..మిగతా 2లో



## బలహీనపడ్డ.. రుతుపవనాలు

రాగల రెండు రోజుల్లో
తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
తెలుగు రాష్ట్రాలకు
వాతావరణ శాఖ కీలక సూచన

**అమరావతి/హైదరాబాద్, జూన్ 29 (మనం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతూ ఉండగా.. ఇంకొన్ని ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతూ ఉన్నాయి. మధ్యప్రదేశ్లో కొనసాగుతున్న ..మిగతా 2లో

### మంచిమాట

మౌనం నుంచి వచ్చిన
మాటలు భయంకరంగాను
చాలా గంభీరంగాను
ఉంటాయి.. అందేకే ఎప్పుడూ
కూడా మౌనాన్ని
మాట్లాడించాలని చూడకు..!

శుభోదయం

## జూలై 8న తెలంగాణలో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 29 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారు. దీనికి సంబంధించి ప్రధాని కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది. జూలై 8న ప్రధాని తెలంగాణలోని వరంగల్‌లో పర్యటించనున్నారు. అది అధికార పర్యటన కాగా, రాజకీయపరంగానూ వాడుకోవాలని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు. వరంగల్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ కాజీపేటలోని వ్యాగన్ ఓరలింగ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ రెండు కార్యక్రమాల తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన వేళ రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఏర్పాట్లు బాగానే చేస్తోంది. మరోవైపు వచ్చే నెల 8న హైదరాబాద్‌లో జేపీ నడ్డా అధ్యక్షతన జరగాల్సిన 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల సమావేశం వాయిదా పడింది.

## రాహుల్ కాన్వాయ్ అడ్డగింత

ఇంఫాల్, జూన్ 29 : హింసాత్మక పరిస్థితులతో అట్టుడికిపోతున్న మణిపూర్ సందర్శనకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం అక్కడికి రాగా పోలీసులు అడ్డుకున్నారు. రాహుల్ అక్కడ పర్యటించకుండా పోలీసులు ఆయనను ఎయిర్‌పోర్టు వద్ద బలవంతంగా దింపేశారు. ఈ ఘటనపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించారు. హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించాలని రాహుల్ అనుకున్నారు. అయితే రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నుంచి ఉద్రిక్త పరిస్థితులు అధికంగా ఉన్న చురచంద్‌పూర్‌కి బయలుదేరిన రాహుల్ కాన్వాయ్‌ని రాష్ట్ర పోలీసులు అడ్డుకున్నారు. ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ వద్ద ఆపివేశారు. భద్రతపై ఆందోళనలు నెలకొనడంతోనే కాన్వాయ్‌ని నిలిపివేసినట్టు వివరించారు. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ని అడ్డుకునే అవకాశాలున్నాయని, పొరపాటు దాడి జరిగే అవకాశాలు లేకపోలేదని, భద్రతా పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతోనే కాన్వాయ్‌ని నిలిపివేశామని బిష్ణుపూర్ ఎస్పీ చెప్పారు. అక్కడి పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని, గత రాత్రి కూడా ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని వివరించారు. రోడ్డు మార్గాన వెళ్లే అవకాశం లేకపోవడంతో హెలికాప్టర్ ద్వారా వాయుమార్గంలో చురచంద్‌పూర్‌కి చేరుకోవాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. అయితే పరిస్థితుల దృష్ట్యా వెనక్కి పంపేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మణిపూర్ పర్యటన నేపథ్యంలో గురువారం ఉదయం పశ్చిమ ఇంఫాల్ జిల్లాలో తాజాగా జరిపిన హింసాకాండలో ఒక వ్యక్తి మరణించగా మరో ఇద్దరు గాయపడ్డారు. గ్రామస్తులపై కొందరు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దుండగుల కోసం గాలింపు కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించనున్న రోజే ఈ ఘటన జరగడంతో రాష్ట్రంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు. మీటీ, కుకీ తెగల మధ్య జరుగుతున్న హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 115మంది మరణించగా 60వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు.

## దేశాన్ని మతపరంగా విభజించే కుట్ర

చెన్నై, జూన్ 29 : దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయాల్సి అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొనడంపై తమిళనాడు సీఎం స్టాలిన్ ఘాటుగా స్పందించారు. దేశంలో మతపరమైన ఘర్షణలను సృష్టించేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, ఎన్నికల్లో నెగ్గేందుకు ప్రజల్ని ఆయన గందరగోళంలోకి నెడుతున్నారని స్టాలిన్ విమర్శించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. పాట్నాలోని జరిగిన విపక్షాల భేటీ తర్వాత ప్రధాని మోదీ భయపడ్డారని, అందుకే ఆయన కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడినట్లు స్టాలిన్ తెలిపారు. మాజీ సీఎం కరుణానిధి తనను కేవలం ఓ కుమారుడిలా చూడలేదని, ఆయనకు పార్టీ కార్యకర్తలు అంతా కుమారులే అని స్టాలిన్ పేర్కొన్నారు.

## బలహీనపడ్డ.. రుతుపవనాలు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర అల్పపీడనం బుధవారం సాయంత్రానికి బలహీనపడి అల్పపీడనంగా మారింది. దీంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయి. ఈ ప్రభావంతో రాష్ట్రంలో ఎండ తీవ్రత కొనసాగింది. అనేక చోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గురువారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీసత్యసాయి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసాయి. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉంది. ఈ ఏడాది జూన్ ప్రారంభంలో ప్రవేశించాల్సిన రుతుపవనాలు ఆలస్యం కావడంతో జూన్ మొదటి వారంలో కూడా ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఇక రుతుపవనాలు వచ్చినా కూడా పెద్దగా ప్రభావం చూపకపోవడంతో రైతులలో కాస్త టెన్షన్ మొదలైంది. తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ చెబుతోంది. రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపారు. అల్పపీడనంతో పాటూ నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గురువారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురిసాయి. ఇంకా ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో శుక్ర, శని వారాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## జెడ్డా అమెరికన్ కాన్సులేట్‌పై దాడి

జెడ్డా, జూన్ 29 (మనం న్యూస్): జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్ పై దాడి చేసిన సాయుధుడితోసహా ఇద్దరు వ్యక్తులు బుధవారం సాయంత్రం భద్రతా దళాల ఎదురుకాల్పులలో మరణించినట్లు సౌదీ గెజిట్ దినపత్రిక గురువారం తెలిపింది. జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్‌పై దాడి చేసిన సాయుధుడు భద్రతా దళాల ఎదురుకాల్పులలో మరణించగా కాన్సులేట్‌కు భద్రతా విభాగంలో పనిచేస్తున్న నేపాలీ కార్మికుడు ఒకరు ఎదురుకాల్పులలో తీవ్రంగా గాయపడి మరణించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ సంఘటన పూర్వాపరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు మక్కా పోలీసులు తెలిపారు. బుధవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్ భవనం సమీపంలో చేతిలో గన్‌తో కారు దిగిన ఒక వ్యక్తి అక్కడ విధి నిర్వహణలో ఉన్న భద్రతా సిబ్బంది కాల్పులు జరిపేందుకు ప్రయత్నించగా పరిస్థితికి అనుగుణంగా భద్రతా సిబ్బంది స్పందించినట్లు పోలీసులు తెలిపారు.

# వైసీపీకి ఓటమి భయం

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలని, ప్రజలను కూడా ఇందులో భాగస్వాములను చేయడం ద్వారా వైసీపీ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. అనర్హులకు ఓట్ల విషయంలో ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తే ఏ అధికారినీ వదిలేది లేదని చంద్రబాబు నేతలతో అన్నారు.

**పటాన్‌చెరులో ఎకరం రూ.30కోట్లు.. ఏపీలో భూములకు ధరేది?: చంద్రబాబు**

వచ్చే ఎన్నికల్లో జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రం గెలుస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి నరకం చూపించిన జగన్‌ను ఎంతమాత్రం ఉపేక్షించడానికి వీల్లేదన్నారు. వైసీపీలోని చిన్న చేపలను ఆపార్టీకి చెందిన పెద్ద చేపలే మింగేస్తున్నాయని దుయ్యబట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు టీడీపీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్‌సీవీ నాయుడికి చంద్రబాబు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి టీడీపీ ఇన్చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలను దోచేస్తూ వారిని నాశనం చేస్తూ పేదల పక్షం అని చెప్పుకోవడం జగన్‌కే చెల్లిందని మండిపడ్డారు. కళ్లు మూయకుండా అబద్ధాలు చెప్పడం జగన్‌కే సాధ్యమని ఎద్దేవా చేశారు. దుర్మార్గుల చేతుల్లో టెక్నాలజీ ఉంటే జరిగే నష్టం ఏమిటో 22ఏ భూముల్లో జరుగుతోన్న దోపిడీ చూస్తే అర్థమవుతోందన్నారు. దేశంలోనే ధనికుడైన పెత్తందారు జగన్.. తాను పేదోడిని అంటున్నారని ఎద్దేవా చేశారు. ధైర్యంగా రాజకీయాలు చేస్తాననే జగన్.. పరదాలు కట్టుకుని తిరుగుతున్నారని ఆక్షేపించారు.

**ఏపీలో భూముల ధరలు పడిపోయాయి..**

ఆంధ్రాలో ఒకప్పుడు ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో 3 ఎకరాలు కొనేవాళ్లని ఇటీవల తెలంగాణ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ అన్నారు. హైటెక్ సిటీ కట్టిన తర్వాత రూ.30వేలు ఉండే ఎకరా రూ.30 కోట్లు అయ్యింది. 2019లో మనం ఓడిపోయిన తర్వాత ఏపీలో భూముల ధరలు పడిపోయాయి. అభివృద్ధి లేదు.. కొనే వాళ్లు లేరు. అందుకే ఏపీలో భూముల ధరలు తగ్గాయి. పటాన్ చెరులో ఎకరం రూ.30కోట్లు.. అవి పెడితే ఆంధ్రాలో 100 ఎకరాలు వస్తుందని కేసీఆర్ అన్నారు. కియామోటార్స్ వచ్చింది కాబట్టి అనంతలో, అమరావతి వచ్చింది కాబట్టి ఇక్కడ ల్యాండ్ విలువ పెరిగింది. ఎక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టు వస్తే అక్కడ, నేషనల్ హైవే వస్తే అక్కడ భూమి విలువ పెరుగుతుంది. కానీ, ఇప్పుడు ఏపీలో ఆ పరిస్థితి లేదు. మలేషియాలో రోడ్లు చూపించి వాజ్‌పేయిని ఒప్పించి నెల్లూరు నుంచి చెన్నై వరకు తొలి రోడ్డు వేశాం.



అదీ తెలుగుదేశం తెచ్చిన విధానాలు, చేసిన ఆలోచనలు. వైసీపీ ప్రభుత్వం వేధింపులతో అమరరాజా వంటి వారు రాజకీయాలు వదిలేయడం, పక్కరాష్ట్రాలకు వెళ్లిపోవడం చేస్తున్నారు' అని చంద్రబాబు ఆరోపించారు.

**ఎస్‌సీవీ నాయుడు ఎక్కడుంటే ఆ పార్టీదే అధికారం**

ఈ సందర్భంగా చంద్రబాబు సమక్షంలో బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎస్‌సీవీ నాయుడు ఒకరిపైఒకరు పంచ్ డైలాగులు వేసుకోవం చర్చనీయాంశమైంది. ఇరువురి ప్రసంగాలపై పార్టీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగింది. ఎస్‌సీవీ నాయుడు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని సుధీర్‌రెడ్డి తెలిపారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు సీఎం అయ్యారని, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరాక వైఎస్సార్ సీఎం అయ్యారని గుర్తు చేశారు. వైకాపాలో చేరాక జగన్ సీఎం అయ్యారనీ.. ఇప్పుడు తెలుగుదేశంలో చేరినందున చంద్రబాబు సీఎం కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఎస్సీవీ నాయుడు లక్కీ స్టార్ అని ఛలోక్తులు విసిరారు.

# కేబినెట్ విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

జరిపారు. కేంద్ర మంత్రివర్గంలోనూ, పార్టీ సంస్థాగత విభాగాల్లోనూ మార్పులు, చేర్పులు జరగబోతున్నాయనే ఊహాగానాల నడుమ ఈ చర్చలు జరిగాయి. ఈ ఏడాది చివరిలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ తదితర రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. అదే విధంగా 2024లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఈ అన్ని ఎన్నికల్లో పార్టీ సర్వసన్నద్ధంగా, సమరోత్సాహంతో దూసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వంలోనూ, జాతీయ, రాష్ట్ర స్థాయిల్లోనూ మార్పులు జరగబోతున్నాయని కొన్ని రోజుల నుంచి ఊహాగానాలు ప్రచారమవుతున్నాయి. మోదీ అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని, తిరిగి వచ్చిన వెంటనే పార్టీ పట్ల దృష్టి సారించారు. మోదీ మంగళవారం మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో వందే భారత్ రైళ్లను ప్రారంభించిన అనంతరం బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి పౌరస్మృతి అవసరం చాలా ఉందని నొక్కి చెప్పారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో దీని గురించి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు రాబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బీజేపీ ప్రణాళికను సిద్ధం చేసింది. మైక్రో మేనేజ్‌మెంట్ కోసం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. పార్టీ పనితీరును సరళీకృతం చేయడానికి బీజేపీ మొదటిసారిగా దేశాన్ని మూడు విభాగాలుగా విభజించింది. ఇందుకోసం బీజేపీ ఉత్తర ప్రాంతం, దక్షిణ ప్రాంతం, తూర్పు ప్రాంతాన్ని నిర్ణయించింది. జులై 6, 7, 8 తేదీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ నేతలతో బీజేపీ అధ్యక్షుడు జేపి నడ్డా సమావేశం కాబోతున్నారు. ఈక్రమంలోనే జులై 6వ తేదీన ఈస్ట్ రీజియన్, 7న నార్త్ రీజియన్, 8న సౌత్ రీజియన్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల, రాష్ట్ర ఇంఛార్జిలతోపాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరవుతారని బీజేపీ నాయకులు చెబుతున్నారు. జులై 6వ తేదీన గౌహతిలో ఈస్ట్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల నుంచి పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తులు సమావేశంలో పాల్గొంటారు. జులై 7వ తేదీన ఢిల్లీలో ఉత్తర ప్రాంత సమావేశం జరగనుంది. ఇందులో జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, రాజస్థాన్, గుజరాత్, డామన్ దయ్యూదాదర్ నగర్ హవేలీ, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానాకు చెందిన బీజేపీ నేతలు పాల్గొంటారు. జులై 8వ తేదీన హైదరాబాద్‌లో సౌత్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ముంబై, గోవా, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ పార్టీల అధికారులతో చర్చలు జరుపుతారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బీజేపీ భేటీలో 2023 చివరలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ ఆర్గనైజేషన్ లీడర్ బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. అయితే సంస్థలో పునర్వ్యవస్థీకరణకు సంబంధించి మేధోమథనం తర్వాత ప్రధాని మోదీతో ఈ సమావేశం జరిగిందని, ఇలాంటి పరిస్థితిలో పార్టీలో చాలా మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ నేతలు.. ఎక్కువగా ఈ ఐదు రాష్ట్రాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నెలలో రెండుసార్లు ఆయా రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు.

ప్రస్తుతమున్న మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికి.. కొత్తవారికి చోటు కల్పించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే, సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా మంత్రి మండలి సమావేశమవుతుంది. జులై మూడో వారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మరి మోదీ భేటీ.. పార్లమెంట్ సమావేశాలకా? మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకా? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే..! ఇదిలా ఉండగా.. గత కొన్ని రోజులుగా ఇటీవల పార్టీ అధ్యక్షుడు నడ్డా, హోంమంత్రి అమిత్ షా, పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్.. రాష్ట్రాల వారీగా నేతలతో సమావేశాలు జరిపారు. లోక్సభ, పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర స్థాయిలో సంస్థాగత మార్పులు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో నాయకత్వ మార్పులు కూడా ఉండొచ్చని సమాచారం.

# విశాఖలో కిడ్నాప్‌ల కలకలం



విశాఖపట్టణం, జూన్ 29 (మనం న్యూస్): వరుస కిడ్నాప్ ఘటనలు విశాఖలో కలకలంరేపుతున్నాయి. ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారం మరవకముందే మరో ఘటన జరగడంతో కలకలం రేగింది. విశాఖలో రియల్టర్ కుటుంబం కిడ్నాప్‌నకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు శ్రీనివాస్ అనే రియల్టర్‌తో పాటు ఆయన భార్య లోవ లక్ష్మిని కిడ్నాప్ చేశారు. విశాఖలో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దంపతులిద్దరూ కిడ్నాప్‌నకు గురయ్యారు. కిడ్నాప్‌నకు పాల్పడిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాస్ దంపతులు విజయవాడ నుంచి విశాఖకి కొద్ది రోజుల క్రితం వ్యాపారం నిమిత్తం వచ్చారు. 2021 జూన్‌లో విజయవాడలో రియల్టర్ శ్రీనివాస్‌ని చీటింగ్ కేసులో పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.3 కోట్లను శ్రీనివాస్ కాజేసినట్లు ఆరోపణలు వచ్చాయి.. అందులో 60 లక్షల రూపాయల ఇవ్వాలని కిడ్నాప్ చేసిన దుండగులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఈ కిడ్నాప్ ఎపిసోడ్‌కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసులో పూర్తి వివరాలు బయటకు వచ్చిన తర్వాత వెల్లడించే అవకాశం ఉంది. ఇటీవల ఎంపీ కుటుంబం కిడ్నాప్ కు గురైంది. అది కూడా రియల్ ఎస్టేట్ వివాదమేనన్న అనుమానాలు వినిపించాయి. ఇద్దరు రౌడీషీటర్లు రెండు రోజుల పాటు ఎంపీ కుటుంబాన్ని ఆయన స్నేహితుడైన ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వర రావును అదుపులో ఉంచుకుని లక్షల నగదు తమ ఖాతాకు బదిలీ చేయించు కున్నారు. చివరకు విషయం గుర్తించి ఎంపీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. వెంటనే కిడ్నాపర్లను పట్టుకున్నారు. కానీ ఈ కేసులో ఇంకా ఎన్నో అనుమానాలు మిగిలిపోయి ఉన్నాయి. రియల్ ఎస్టేట్ గొడవ కాదని రౌడీషీటర్లే డబ్బుల కోసం కిడ్నాప్ చేశారని పోలీసులు అధికారికంగా ప్రకటించారు. అయితే ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ విశాఖలో బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి కావడంతో ఇందులో ఏవో లొసులుగు ఉన్నాయని జనం నమ్ముతున్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తామని సీఎం జగన్ ప్రకటించిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. అదే సమయంలో రియల్ ఎస్టేట్ గొడవలు కూడా ప్రారంభమయ్యాయి. అధికార పార్టీ నేతల ప్రమేయంతో సెటిల్మెంట్‌లు కూడా చేస్తున్నారన్న ప్రచారం జరుగుతూండటంతో.. ఇవి మరీ ఎక్కువ అయ్యాయి. ఈ క్రమంలో తరచూ కిడ్నాప్‌లు చోటు చేసుకుంటూండటం.. అక్కడి ప్రజల్లో భయాందోలనలకు గురి చేస్తోంది. అయితే పోలీసులు మాత్రం విశాఖలో రౌడీషీటర్లను ఏరి వేశామని ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని చెబుతున్నారు.

**ఆర్థిక లావాదేవీల్లో వివాదాల వల్లే దంపతుల కిడ్నాప్: విశాఖ సీపీ**

విశాఖలో స్థిరాస్తి వ్యాపారి దంపతుల కిడ్నాప్ ఘటనపై నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ స్పందించారు. స్థిరాస్తి వ్యాపారం ఆర్థిక లావాదేవీల్లో వివాదాల వల్లే దంపతులను కిడ్నాప్ చేసినట్లు సీపీ వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన పట్నాల శ్రీనివాస్, లోవ లక్ష్మి దంపతులు నాలుగు నెలల క్రితం విశాఖకు వచ్చి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నారు. బుధవారం పట్నాల శ్రీనివాస్ దంపతులను బ్రహ్మయ్య, సాయినిఖిల్, మణికంఠ, ప్రదీప్‌రెడ్డి అనే నలుగురు వ్యక్తులు శ్రీనివాస్ దంపతులను కారులో అపహరించారు. గతంలో శ్రీనివాస్ వీరితో కలిసి ఎంకే కన్‌స్ట్రక్షన్స్ పేరుతో వ్యాపారం చేశాడని సీపీ తెలిపారు. దంపతులను కిడ్నాప్ చేసిన అనంతర ఎలమంచిలి దగ్గర శ్రీనివాస్ భార్య లక్ష్మిని విడిచిపెట్టడంతో.. ఆమె కత్తిపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో నిందితులను పట్టుకున్నామని తెలిపారు. గతంలో శ్రీనివాస్‌పై కంచికచర్ల, నర్సీపట్నం, రాజమండ్రి, విజయవాడలో మోసం కేసులు నమోదయ్యాయని సీపీ వెల్లడించారు. విశాఖలో గన్ లైసెన్స్‌లపై కూడా సీపీ స్పందించారు. 2020 నుంచి 15 మంది తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేశారని తెలిపారు. 2020లోనే కలెక్టరేట్ ద్వారా గుడివాడ అమర్నాథ్ తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేశారని తెలిపారు. ఇటీవల కిడ్నాప్కు గురైన ఇద్దరూ తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు.

## పవన్ నిలకడ లేని మనిషి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. యువగళానికి గళమే లేదని, లోకేశ్ ఒక మాట చెప్పబోయి మరో మాట చెబుతున్నాడన్నారు. ఏపీలో మళ్లీమళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని, ఆ విషయం అర్థమైపోయి ఊగిపోతూ మాట్లాడుతున్నారన్నారు. మంచి నాయకుడి మీద విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తాను ఓడిపోయిన సందర్భంలో చాలా బాధ పడ్డానని ఇప్పుడు చెబుతున్నారని, గతంలో తాను ఓటమిని లెక్కచేయబోనని అన్నారని గుర్తుచేశారు. ఈయన మాట మీద నిలబడే వ్యక్తి కాదని ఎద్దేవా చేశారు. పవన్‌ని నమ్ముకొని రాజకీయాలు చేస్తే అందరూ నష్టపోతారన్నారు. పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారాహి అంటే అమ్మ వారి పేరు. అమ్మవారి పేరు పెట్టుకుని వాహనం పైకి ఎక్కి మాట్లాడటం సరికాదన్నారు. పవన్ చేసే ప్రతి పనికి ఒక కథ ఉంది. సినిమాలో పవన్ కథానాయకుడు. రాజకీయల్లో కంత్రీ నాయకుడు. పవన్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. పవన్ రాజకీయాలకు అన్ఫరుడు. రాజకీయాల్లో చంద్రబాబుకు పవన్ డబ్బింగ్ చెబుతున్నారు. లోకేష్ యువగళానికి అసలు గళం లేదు. టీడీపీది బస్సు యాత్ర కాదు.. అది తుస్సు యాత్ర అంటూ విమర్శలు చేశారు. అంతకుముందు అంబటి రాంబాబు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. మనోవాంఛ, స్వార్థం, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలో ఆంతర్యమని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పిడుగురాళ్ల మార్గంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, ఏడాదంతా కుటుంబాల్లో నూతన శోభ వెల్లివిరియాలని మంత్రి ఆకాంక్షించారు.

## నవరత్నాల బాగోతం

(మొదటిపేజీ తరువాయి)

అమలు కాలేదన్నారు. బోధనా రుసుము చెల్లింపు కింద ఇచ్చిన రెండు హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. వైఎస్సార్ జలయజ్ఞం కింద ఇచ్చిన మూడు హామీలకు మూడూ పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. మద్యనిషేధం అంటూ ఇచ్చిన ఒక్క హామీ ఇంతవరకు అమలుకాలేదన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూతల కింద ఇచ్చిన నాలుగు హామీల్లో నాలుగు పెండింగ్‌లోనే ఉన్నాయని అచ్చెన్నాయుడు చెప్పు కొచ్చారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు లేనందుకు ప్రభుత్వంపై కేసులు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో దొరికే నాసిరకం మద్యాన్ని అధికారపార్టీ ఎమ్మెల్యేలు త్యాగలరా అటూ ప్రశ్నించారు. బోండా ఉమా మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పాలనలో 6093 ఖైదీలు కాగలరు కానీ సత్య నాదెండ్లలు కాలేరని వ్యాఖ్యలు చేశారు. ఎవరికో పుట్టిన బిడ్డకు తన పేరు పెట్టుకున్నట్లుగా టిడ్కో ఇళ్లపై ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు.

## విద్యలో పాత విధానాన్ని తీసుకొస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకొస్తామన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కంపెనీలను వేరే రాష్ట్రాలకి వెళ్లేలా చేస్తోందని, అలాంటి పరిస్థితి రానివ్వకుండా చేస్తామని నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలను నిత్యావసర రేట్లు పెంచి పీడిస్తున్న విధానాన్ని మారుస్తామని, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేదిస్తామని, యువత తప్పుదోవ పట్టకుండా చూస్తామన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యలో సమూల మార్పులు తీసుకొస్తామని, మొదటి 100 రోజుల్లో 77జీవోను రద్దు చేస్తామని, పాత పద్ధతిలో ఫీజు రియంబర్స్‌మెంట్ తీసుకొస్తామన్నారు. అధికారంలోకి రాగానే గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలుపుతామన్నారు. మేనమామ (జగన్) విద్యార్థులకు ఇపుడు కంసు మామలాగా మారిపోయారని విమర్శించారు. విద్యార్థులకు అందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. స్వంత జిల్లా కోసం ఒక్క కంపెనీ అయినా, ఒక్క ప్రాజెక్టు అయినా సీఎం జగన్ తెచ్చారా?.. కడప జిల్లాకు ఒక కాన్సర్ గడ్డలాగా మారిపోయానని లోకేష్ దుయ్యబట్టారు. కోవిడ్ వారియర్స్ పేరుతో ఎంతో మందికి ఉద్యోగం కల్పించి ఇపుడు నడి రోడ్డులో వదిలేసారన్నారు. విదేశీవిద్యని తీసుకొస్తే, ఇపుడు జగన్ అదికూడా లేకుండా చేశారని, టీడీపీ ప్రభుత్వం రాగానే విదేశీవిద్య కార్యక్రమాన్ని తీసుకొస్తామన్నారు. ఏపీకి రాజధాని కూడా లేకుండా చేసిన ఘనత ఈ సైకో ముఖ్యమంత్రిదేనన్నారు. ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రముఖ కంపెనీ వస్తే ఇపుడు ఆ కంపెనీలన్ని వేరే రాష్ట్రాలకి వెళ్లిపోయాయన్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదన్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయికి కేరాఫ్ అడ్రెస్‌గా మార్చారని, ప్రతి యూనివర్సిటీలో, ప్రతి ఇంజనీరింగ్ కాలేజీలో గంజాయి దొరుకుతుందని, అంతలా గంజాయి సాగు జరుగుతోందన్నారు. ఈ సైకో ప్రభుత్వంలో గంజాయి మత్తులో విద్యార్థులు బలైపోతున్నారని, టీడీపీ అధికారంలోకి రాగానే గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తామని నారా లోకేస్ స్పష్టం చేశారు.

## మునిసిపాలిటీలో డ్రైనేజ్ సమస్య తీర్చిన మునిసిపల్ చైర్మన్



కుప్పం, జూన్ 29, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి మునిసిపాలిటీ అయిన తర్వాత మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ గారి దృష్టికి వ్యాపారస్తులు డ్రైనేజ్ సమస్య తీసుకుని రాగా ముందున్న స్లాబ్లను తీసి డ్రైనేజ్ పూర్తిగా మట్టితో నిండిపోయి ఉండగా వాటిని తొలగిస్తూ వెంట నే దానిపై సిమెంటు స్లాబులు వేసి మళ్లీ వ్యాపారస్తులకు యధావిధంగా వ్యాపారం చేసుకోవడానికి అందు బాటులోకి తీసుకొస్తానని తెలిపారు, ప్రజలు చిన్నచిన్న మరియు అక్క డున్న వ్యాపారస్తులు వర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్ కుమార్, ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్, మరియు మున్సి పాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జూలై 4 న ముఖ్యమంత్రి చిత్తూరు రాక



తిరుపతి, జూన్ 29, మనం న్యూస్: ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం హెలిప్యాడ్, బహిరంగ సభ నిర్వహణ కు స్థలాల పరిశీలన... జూలై 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిచిత్తూరు పర్యటనలో భాగంగా హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలించిన ఉప ముఖ్య మంత్రి మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, ఇందన, విద్యుత్ మరియు శాస్త్ర సాంకేతిక శాఖా మాత్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, .రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల రాష్ట్ర సలహాదారులు తలశీల రఘురాం, గౌ.జడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్.పి రిశాంత్ రెడ్డి, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎ స్ బాబు,ఎం ఎల్ సి భరత్ లతో కలసి హెలిప్యాడ్, బహిరంగ సభ నిర్వహణకు స్థలాల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా నందు హెలిప్యాడ్ ఏర్పాటు నిమిత్తశీ మెసానికల్ గ్రౌండ్, మరియు బహిరంగ సభ నిమిత్తం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లను పరిశీలించి విజయా డెయిరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసి పి.శ్రీనివాసులు,రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్,చిత్తూరు నగర మేయర్ అముద, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య,జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు ఆర్డిఓ రేణుకా,అడిషనల్ ఎస్పీ సుధాకర్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం



తిరుపతి (టీటీడీ), జూన్ 29, మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం (అభిధే యక అభిషేకం) జరుగనుంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారి ఉత్సవ మూర్తులకు ఏడాది కోసారి స్వర్ణకవచాలను తొలగించి శుద్ధి చేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా జూన్ 30న కవచాధి వాసం, జూలై 1న కవచ ప్రతిష్ఠ, జూలై 2న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం మహాశాంతి హోమం, పుణ్యాహ వచనం చేపడతారు. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాదీ ఆషాడ మాసం, జ్యేష్ఠా నక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు.

## పండుగకి ముస్లింలకు కళ్యాణ ఫౌండేషన్ సొసైటీ చేయూత



రామకుప్పం, జూన్ 29, మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లపల్లి గ్రామ పంచాయితి గెర్నిపల్లి గ్రామంలో గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా కళ్యాణ్ పౌండషన్ సొసైటీ ఆధ్వర్యంలో. ముస్లిం మహిళలకు చీరలు వితరణ చేశారు ఈ సందర్భంగా కళ్యాణ్ పౌండషన్ చైర్మేన్ డాక్టర్ ఎం. పవన్ క్షళ్యాణ్ మాట్లాడతూ మా సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రీన్ వితరణ చేస్తామన్నారు ఈ క్రమంలోనే బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతమైన గెర్నిపల్లిలో పేదలకు చీరలు వితరణ చేశామన్నారు ఈకార్యక్రమంలో కళ్యాణ్ పౌండషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సుబ్రహ్మణ్యం నవీన్ శివ అశోక్ పాల్గొన్నారు

## జూలై 4న రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు

# పర్యటనను విజయవంతం చేద్దాం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి
- అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయండి
- రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు పర్యావరణ, శాస్త్ర సాంకేతిక,భూగర్భ గనుల శాఖా మంత్రి అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించండి
- జిల్లా కలెక్టర్



చిత్తూరు,జూన్ 29, మనం న్యూస్: జూలై 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరుపర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.నారాయణ స్వామి తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జూలై 4 న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్ర అటవీ,విద్యుత్, పర్యావరణ మరియు శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖా మంత్రి డా.పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, రాజం పేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనల సలహాదారు తలశీల రఘురాం, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పి రిశాంత్ రెడ్డి, ఎం ఎల్ సి భరత్, చిత్తూరు, పూతల పట్టు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎస్. బాబులతో కలసి సమీక్షా సమావేశం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనను ఉన్నతాధి కారులు మరియు జిల్లా అధికారులు, సిబ్బంది సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు పర్యా వరణ, శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో ఎటువంటి చిన్నపాటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వ హించాలని అధికారులకు సూచించా రు.ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ వారు సంబంధిత శాఖ అధికారు లకు మరియు సిబ్బందికి విధులను కేటాయించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగానికి మంచి పేరు వచ్చేలా తమ విధులను బాధ్యతా యుతంగా నిర్వహించి ఈ పర్యటన ను విజయ వంతం చేయాలన న్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 4న ముఖ్యమంత్రిచిత్తూరు పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయ వంతం చేద్దామని అధికారులకు కేటాయించిన విధులను బాధ్యత తో నిర్వహించి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలన్నారు. చిత్తూరు శాసన సభ్యులుమాట్లాడుతూ గతంలో 2019 లో అమ్మ ఒడి కార్య క్రమం చిత్తూరులో లాంచనంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రారంభించడం జరిగిందని, ఆ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేశారని, జూలై 4 ముఖ్యమంత్రి పర్యటన అందరూ కలిసి పనిచేసి విజయవంతం చేద్దామన్నారు.ఈ సమీక్షా సమా వేశంలో జెసి పి. శ్రీనివాసులు,డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, చిత్తూరు నగర మేయర్ అముద, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య,రేస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి, డిఆర్ డి ఎ, డ్వామా పిడిలు, తులసి,గంగాభవాని, ఆర్ అండ్ బి,పి ఆర్ ఎస్ఈలు ఉమా మహేశ్వర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, డిఈఓ విజయేంద్ర రావు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకట రమణా రెడ్డి, ఆర్ టిసి ఆర్ ఎం జితేంద్ర నాథ్ రెడ్డి,డి టి సి నిరంజన్ రెడ్డి, ట్రాన్స్కోఎస్ ఈ కృష్ణారెడ్డి, ఇంచార్జి డిఎం హెచ్ ఓ డా.రాజ శేఖర్ రెడ్డి,డి పి ఓ లక్ష్మి,సి పి ఓ ఉమా దేవి, మెప్మా పీడీ రాధమ్మ, చిత్తూరు, కుప్పం ఆర్డీఓలు రేణుక, శివయ్య, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ అరుణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సభ్యులకు ఉత్తమ సేవా అవార్డు కార్యక్రమం





కుప్పం, జూన్ 29, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కిసంబంధించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు వారికి సహాయం అందించడం మనందరి బాధ్యత అనే దృఢ సంకల్పంతో కుప్పం ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి అనతి కాలంలోనే ఎంతోమంది అండగా నిలబడి, ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన కుప్పం లయన్స్ క్లబ్ వారికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఉత్తమ సేవానించిన వారీగా గుర్తిస్తూ అవార్డులను అందించారు. బెంగళూరులో నిర్వహించిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ అప్రిసేషన్ అవార్డు కార్యక్రమంలో కృష్ణ రెడ్డి , పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మరియు వినుత ప్రకాష్ , డిస్ట్రిక్ట్ గవర్నర్ గారిచే ఈ అవార్డ్స్ని మనకు లయన్స్ క్లబ్ కు వివిధ విభాగాల్లో ఉత్తమ సేవా అవార్డులను అందు కున్నట్టు కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.ఎ.మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కుప్పం లయన్స్ క్లబ్ తరపున లయన్ సత్యేంద్ర శేఖర్, లయన్ పిజి సెల్వం, లయన్ సెంథిల్ కుమార్, చంద్ర మరియు క్లబ్ సభ్యులు కూడా పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతం ఆయన కుప్పం ప్రాంతంలో ఎంతోమంది సేవ హృదయం కలిగిన వారు లయన్స్ క్లబ్ వారి తరపున ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని, ఎంతోమంది పేదవారికి బాసటగా నిలిచారని క్లబ్ ఏర్పాటు చేసిన కొద్ది సమయంలోనే ఎన్నో సేవలు అందించి, ఎవరు చేయలేని కొన్ని నిరంతర సేవా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారు కుప్పం లయన్స్ క్లబ్ వారిని అభినందించినట్లు మహేష్ తెలిపారు. అదేవిధంగా ఇకపై కూడా ప్రజలకు అందించే సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు కూడా పాలు పంచుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు .అదేవిధంగా మొత్తం లయన్స్ క్లబ్ లో సేవ కార్యక్రమలలో మూడవ స్థానం దక్కింది అని దానితో పాటు రూరల్ లయన్స్ క్లబ్ లలో ఉత్తమ అధ్యక్షుల అవార్డును అందుకోవడం జరిగిందని కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ తెలిపారు.

## శాస్త్రోక్తంగా ప్రారంభమైన శ్రీ శ్రీనివాస చతుర్వేద హవనం

- వేద మంత్రాలతో మార్మోగిన మైదానం





తిరుపతి(టీటీడీ),జూన్ 29, మనం న్యూస్: లోక కల్యాణార్థం టీటీడీ పరిపాలన భవనంలోని మైదానంలో గురువారం ఉదయం శాస్త్రోక్తంగా శ్రీనివాస చతుర్వేద హవనం ప్రారంభమైంది.రుత్వికులు కలశ స్థాపన, కలశ ఆవాహన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ మాని సంకల్పం, భక్త సంకల్పం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. 32 మంది రుత్వికులు నాలుగు వేదాల్లోని మంత్రాలను పఠిస్తూ హవనం చేశారు. వేద మంత్రాలతో టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని మైదానం మారుమోగింది. మధ్యాహ్నం 1 గంట వరకు హవనం జరుగు తుంది. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవో శ్రీమతి సదా భార్గవి ఈ కార్యక్రమంలో పాల్గొని సంకల్పం చేసుకున్నారు.లోక కల్యా ణార్థం చతుర్వేద హవనం : టీటీడీ ఈవో ఎవి ధర్మా రెడ్డి లోక కల్యా ణార్థం వారం రోజుల పాటు తిరుపతిలో తొలిసారిగా శ్రీ శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈఓ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం చతుర్వేద హవనం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై 5వ తేదీ వరకు ఏడు రోజులపాటు 32 మంది రుత్వికులు ఈ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. సృష్టి లోని సకల జీవరాశులు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ నాలుగు వేదాల్లోని మంత్రాలను పఠిస్తూ, ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగుతా యని చెప్పారు . భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమ మార్గదర్శకులు ఆచార్య చిర్రావూరి శ్రీరామ శర్మ మాట్లాడుతూ నాలుగు వేదాల్లోని మంత్రాలను పఠిస్తూ, ఆయా దేవతల కు ఆహుతులను ఇవ్వడం ద్వారా సత్ఫలితం సిద్ధిస్తుందని తెలిపారు. కంచి పరమాచార్యులు చెప్పిన నియమాలను పాటిస్తూ, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం లోని మంత్రాలను పఠిస్తూ హవనం నిర్వహిస్తున్నామని వివరించారు. ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, ఎస్వీ ఉన్నతవేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

రామసముద్రం, జూన్ 29, మనం న్యూస్: మండలం లో గురువారం ఉదయం ముస్లిం సోదరులు అందరూ కలిసి దిగువపేట మసీదు దగ్గర నుంచి చెక్ పోస్ట్ మీదగా దుర్గలమ్మ మిట్ట శ్రీ నివాసపురం రోడ్డు దగ్గర నిర్వహించిన ఈద్గా ప్రార్థన మైదానముకు ముస్లిం సోదరులు పెద్దలు కలిసికట్టుగా ఒకేసారిగా చేరుకున్నారు.ముస్లిం మత పెద్ద ముత్త్యాల్లి సిరాజ్ భాష మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ముస్లిం మత.పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు.అలాగే చెంబకూరు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు.గురువారం బక్రీద్ సందర్భంగా ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాని ప్రార్థించాలని తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు.ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదర భావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.స్థానిక ఎస్సై చంద్రశేఖర్ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.తన సిబ్బందితో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముత్త్యాల్లి సిరాజ్ బాషా, మహబూబ్ బాషా, అల్తాఫ్ ,షాబుద్దిన్ బాషా,కె సిరాజ్ బాషా, పాత్రికేయులు ఆన్సర్ భాష , పేట్ల మస్తాన్,షంషీర్, ఉస్మాన్ ఖాదర్ భాషా, వాటర్ షమీ,మట్లవారిపల్లి హై స్కూల్ మాజీ చైర్మన్ సర్దార్, పాన్ షాప్ ఇమ్రాన్, మిల్క్ షాప్ ముబారక్, మరియు, మండలనాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు, మత పెద్దలు పాల్గొన్నారు.



## ఉచిత శస్త్రచికిత్సల కోసం 86 మంది పేదరోగుల ఎంపిక

తిరుపతి, జూన్ 29, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో గురువారం స్విమ్స్ డైరెక్టర్ వైస్ ఛాన్సలర్ డావ బి.వెంగమ్మ ఆధ్వర్యంలో మేరకు ప్రాణ దాన కమిటీ సమావేశం నిర్వహించి, 86 మంది పేద రోగులను ఉచిత శస్త్రచికిత్స లకు ఎంపిక చేయడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్డావ రామ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రాణ దాన కమిటీ సభ్యులు స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డావవెంగమ్మ, స్విమ్స్ డీన్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డావ అల్లాడి మోహన్, న్యూ రోసర్జరి విభాగాధిపతి ప్రొఫెసర్ డావ రమేష్చంద్ర, అడిషనల్ ఎఫ్ఏ సివఓ, టిటిడి రవి ప్రసాద్, సి.ఎం.ఓ. టిటిడి డావ నర్మదా పాల్గొని పేషంట్ల ఆరోగ్య స్థితిగ తులను, జియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి తిరుమల తిరుపతి దేవస్థానంవారి ప్రాణదాన పథకం క్రింద ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభా గాల క్రింద ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రాణదాన కమిటీ నభ్య లు పాల్గొని కార్డియో థొరాసిక్ - 15, కార్డియాలజి -04,డెర్మా టాలజీ- 01,జనరల్ సర్జరి-03,మెడికల్ ఆంకాలజి-04, మెడిసిన్- 05, న్యూరో సర్జరీ-10, నెఫ్రాలజి- 09, న్యూరాలజి-05, గైనకాలజి-01, రేడియేషన్ ఆంకాలజి-08, గ్యాస్ట్రోఎంట్రాలజి-17, సర్జికల్ ఆంకాలజి-04 మొత్తం 86 మంది పేదరోగులను ప్రాణదాన పథకం క్రింద ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింద న్నారు.పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్నతిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలుసహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించి మరెంతో మంది పేదలకు ప్రాణదానంచేయవలసిందిగా స్విమ్స్ డైరెక్టర్ కోరారు.

## వైభవంగా తొలి ఏకాదశి పండుగ



రామసముద్రం, జూన్ 29, మనం న్యూస్: మండలంలో తొలి ఏకాదశి పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామసముద్రం జనార్ధన స్వామి ఆలయంలో చెంబకూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలిగించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. చెంబకూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోలో శంకర్ శాస్త్రి ఉభయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరి పెద్దలు, ఆలయ కార్యనిర్వహకులు, భక్తాదులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

ములకలచెరువు, జూన్ 29, మనం న్యూస్ : స్థానిక కదిరి రోడ్ లోని ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుర్బానీ గొప్పతనం గురించి ముస్లిం సోదరులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాకు వేడుకోని దువా చేశారు. ఈద్గా మైదానంలో మండల కేంద్రంలోని ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చంద్రగిరి ముస్లింలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బక్రీద్ కానుక

- రూ.2 కోట్లతో షాదీ మహల్ నిర్మాణానికి చర్యలు
- ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో మోహిత్ రెడ్డి

చంద్రగిరి, జూన్ 29, మనం న్యూస్ : చంద్రగిరి ముస్లిం ప్రజలకు బక్రీద్ పండుగ పర్వదినాన కానుకను ప్రకటించారు. రూ.2 కోట్ల తుడా నిధులతో షాదీ మహల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో టెండర్లు పిలిచి రానున్న రంజాన్ నాటికి షాదీ మహల్ అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గురువారం చంద్రగిరి ఈద్గా మైదానంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభా కాంక్షలు తెలియజేశారు. బక్రీద్ నాడు నా జన్మదినోత్సవం రావడం అల్లా కృపగా పేర్కొన్నారు. అల్లా దయవల్ల అందరూ బాగుండాలని కోరారు. ముస్లింలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు మత పెద్దలు మోహిత్ రెడ్డిని ఆశీర్వదించారు. ముస్లిం యువతతో మోహిత్ రెడ్డి ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. టోపీ, షాల్‌తో మత పెద్దలు సత్కరించారు. షాదీ మహల్ నిర్మాణ ప్రతిపాదన పత్రాన్ని మోహిత్ రెడ్డి మత పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు జర్ బహర్, కాలేషా, ఎథిన్ షా, నన్నే సాహెబ్, చంద్రగిరి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ మస్తాన్, మండల కో ఆప్షన్ మెంబర్ ఔరంగజేబు, సిద్దిక్ భాష పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ఆర్‌డిఓ కనక నర్సారెడ్డి



తిరుపతిటౌన్, జూన్ 29, మనం న్యూస్: జగనన్న సురక్ష గడపగడప సర్వే కార్యక్రమం పగడ్బందీగా చేపట్టాలని కుటుంబాలకు అవసరమైన ధృవపత్రాలు అందించేలా చూడాలని తిరుపతి ఆర్‌డిఓ కనక నర్సారెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక తిరుపతి నగరపాలక సంస్థ 41 వ వార్డు 1,2 సచవాలయ పరిధిలో ఆర్డిఓ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వే లో వున్న సచివాలయ ఉద్యోగులకు వాలింటర్లకు పలు సూచనలు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ సురక్ష సర్వే జరిగిన 7 వ రోజు కుటుంబాలకు అవసరమైన ధృవపత్రాలను క్యాంపు నిర్వహించి అందించాల్సి ఉంటుందని సూచించారు. తప్పనిసరి 11 రకాల అంశాలకు సంబంధించి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించి వారికి అవసరమైనవి ఇప్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఆర్డీవో పర్యటన లో వార్డు స చివాలయ అడ్మిన్ లు సుభాస్, లావణ్య వాలిం టర్లు తేజేస్ , ఝాన్సి, శైలజ, శివ, వసంత వున్నారు.

## నేడే ఉపాధి హామీ సామాజిక సర్వే ఓపెన్ ఫోరం

- ఏపీఓ అంజనప్ప

మొలకలచెరువు, జూన్ 29, మనం న్యూస్: తంబళ్లపల్లి మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక సర్వే పూర్తయి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ప్రజాప్రతినిధులు,ప్రజల సమక్షంలో బహిరంగ విచారణ జరుగుతుందని ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప విలేకరులకు తెలిపారు. మండలంలో ఉపాధి హామీలో 1400 పనులకు గాను కూలీల వేతనాలు రూ5.49 కోట్లు, మెటీరియల్ ఖర్చు రూ 16 లక్షలు, పంచాయతీరాజ్ శాఖలో 46 పనులకు గాను రూ1.22 కోట్లు పనులు జరిగాయని చెప్పారు.ఈ జరిగిన ఉపాధి పనులను సామాజిక సర్వే బృందం నిష్పక్షపాతంగా పరిశీలించి నివేదికలు పంచాయతీ స్థాయిలో వివరించారని శుక్రవారం వారు తమ నివేదికలను మండల స్థాయి గ్రామ సభకు నివేదిస్తారని తెలిపారు.ఈ సామాజిక సర్వేకు జిల్లాస్థాయి అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరవుతారని తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

- పండుగ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సురేష్
  ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలని కాంక్ష



కుప్పం, జూన్ 29 , మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించిబక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని డాక్టర్ సురేష్ తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# బిఆర్‌ఎస్‌లోకి లోక్ సత్తా నాయకులు

- భవిష్యత్తులో భారీ చేరికలు
- బిఆర్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్




తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 29, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేసేందుకు ఆంధ్ర రాష్ట్రంలో టిఆర్‌ఎస్ పార్టీ ఏర్పడిందని దీనిని బలోపేతం చేయడానికి లోక్సత్తా నాయకులు బి ఆర్ ఎస్ లోకి చేరారు అప్పుల ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా చేయడానికి కేసీఆర్ అన్నారని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అన్నారు.గురువారం తిరుపతి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో లోక్సత్తా నాయకులతో కలసి ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూఉద్యమ స్ఫూర్తి, అభివృద్ధే నినాదం, సమర్థవంతమైన స్ఫూర్తి తో తెలంగాణను సాధించి, దేశంలోనే ప్రముఖ రాష్ట్రంగా తీర్చిదిద్దిన తెలంగాణ సీఎం కేసీఆర్ తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని లోక్ సత్తా. స్థానిక రాష్ట్ర నేతలు కల్లూరు బాలసుబ్రమణ్యం, బెల్లంకొండ సురేష్, సోమ సుందరం పిళ్లై, గుణకల గురునాథం, విష్ణువర్ధన్, సాయికుమార్, రాధా ,రాజగోపాల్, తది తరులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బిఅర్‌ఎస్‌లోకి చేరారు. ఆంధ్రప్రదేశ్లో మూడవ ప్రధాన పార్టీగా టిఆర్‌ఎస్ ఎదుగు తుందని కొనియాడారు. రాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయి 9 సంవ త్సరాలు (టిడిపి) చంద్రబాబు, 5 సంవత్సరాలు (వైసిపి) జగన్ పాలన కొనసాగించారన్నారు. వీరి పాలనలో అప్పులు చేసి సంక్షేమ పథకాలు ఇవ్వడం వల్లే ఆంధ్రప్రదేశ్ అప్పుల ప్రదేశ్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్‌ల సమర్థ పాలనలో పరిశ్రమలను తీసుకొచ్చి స్వర్ణ తెలంగాణ గా మార్చారని కొనియాడారు. మన రాయల సీమ ను అభివృద్ధి చేయలేని దుస్థితిలో మన రాయలసీమ మాజీ ము ఖ్యమంత్రులు ఉన్నారని వీరి వల్లనే రాయలసీమ అభివృద్ధికి నోచుకో లేదని దుయ్యబట్టారు. ఇంతవరకు రాజధానిని ఏపీకి కేటా యించ లేదన్నారు. రాయలసీమ రాజధానిగా కర్నూలును ఎందుకు ఇవ్వ లేదని, మద్రాస్ నుంచి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా విడి పోయినప్పుడు కర్నూలే రాజధానిగా ఉందని ఇప్పుడు కర్నూలు రాజధానిగా ఎందుకివ్వరని ప్రశ్నించారు. ధనికులున్న ప్రాంతాన్ని రాజధానిగా ఏ ర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఎవ్వరికి భయపడని నేత కేసిఆర్ ఆయన ధైర్యమే దేశ రాజకీయాల్లోకి భారత రాష్ట్ర సమితిగా టిఆర్‌ఎస్ ముందుకు కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ లోకి త్వరలోనే భారీ చేరికలతో పార్టీ బలోపేతాను చేసి రాను న్న ఎన్నికల్లో అన్ని ప్రాంతాల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవు తున్నమన్నారు.

# ఘనంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



చంద్రగిరి, జూన్ 29, మనం న్యూస్: చంద్రగిరి శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు చంద్రగిరిలో ఘణంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా చంద్రగిరి మండలం కేంద్రమైన చంద్రగిరిలో టవర్ క్లాక్ వద్ద మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకల కోసం 500 కిలోల కేకును ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. వేడుకలను చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు.ఇందులో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.తనకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను జన్మదిన వేడుకలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు అన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య అయినా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని,నియోజకవర్గ ప్రజలకు తన తండ్రి యంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాగా తాను అండగా నిలుస్తానని ఆయన అన్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి,ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, చెవిరెడ్డి రఘు నాథరెడ్డి, వైస్ యం పి పి, బొజ్జా వెంకటరత్నం మండల పార్టీ అధ్యక్షులు కోటాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు అగరాల దేవా రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోస్ చంద్రా రెడ్డి, నాగ రాజు, పార్టీ నాయకులు మల్లం చంద్రమౌళి రెడ్డి, బుల్లెట్ చంద్ర మౌళి రెడ్డి, ప్రవీణ్, రాజయ్య, మస్తాన్, పి. చంద్ర శేఖర్ రెడ్డి, మణి యాదవ్, పా నేటి చెంగ్రాయులు, అగరాల భాస్కర్ రెడ్డి, వరలక్ష్మి, కసా గోపాల్, రూప రామ్మూ ర్తి, నాగభూషణం, నాగేశ్వరరావు, దూర్వాసులు, బండారు చంద్ర,బం డారు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై జాగ్రత్తగా వ్యవహరించాలి

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 29, మనం న్యూస్: జరగనన్న జగనన్న సురక్ష కార్యక్రమంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సచివాలయ సిబ్బందికి సూచనలు చేసారు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత. తిరుపతి నగరంలోని 30, 31 సచివాలయాలను, బొమ్మగుంట పరిసరాలను గురువారం కార్పొరేటర్ సి.కె.రేవతితో కలిసి కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజా పథకాలు అర్హులైన వారికి ఖచ్చితంగా అందాలని, ఒకవేళ ఎవరికైన అర్హత వుండి కూడా అందకుండా వుంటె ఇంటింటికి వెళ్ళి పరిశీలించి వారికి అందేలా చేయాలన్నారు. అదేవిధంగా వారికి అవసరమైన ప్రభుత్వ సర్టిఫికెట్లు వారి వద్ద లేకపోతే ధరఖాస్తు చేయించి మంజూరు చేయించే పూర్తి భాధ్యత సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లదేనని కమిషనర్ హరిత స్పష్టం చేసారు. వాలంటీర్లు తమ ప్రాంత పరిధిలోని ప్రతి యాభై ఇళ్ళను క్షుణ్ణంగా సర్వే చేయాలని, ప్రభుత్వం కల్పించిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఇంటి వారికి వివరించి, వారికి అవసరమై సర్టిఫికెట్స్ మంజూరుకు దగ్గరుండి ఇప్పించాలన్నారు. కార్పొరేటర్ సి.కె.రేవతి మాట్లాడుతూ కాలువను శుభ్రం చేయించాలని, అదేవిధంగా వీధి లైటు వెలగడం లేదని చెప్పడంతో, వెంటనే కమిషనర్ హరిత స్పందిస్తూ వాకిటాకి ద్వారా ఎలక్ట్రికల్ డిఈ నరేంద్రకి ఆదేశాలు జారీ చేస్తూ తక్షణమే మరమ్మత్తులు చేసి లైట్ వెలిగించాలన్నారు. అదేవిధంగా కాలువను శుభ్రం చేయించాలని శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. బొమ్మగుంటలోని కొన్ని ఇండ్ల వద్దకు కమిషనర్ వెల్లి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వివరించి, వారికి ఏవైన సర్టిపికెట్స్ కావాలంటె ధరఖాస్తు చేసుకుంటె ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచితంగా అందజేస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సి.కె.రేవతి, వార్డ్ నాయకులు సి.కె.రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెయింట్ పని చేస్తున్న యువకున్ని కాటేసిన పాము



మదనపల్లి క్రైమ్, జూన్ 29, మనం న్యూస్ : పాము కాటేసిన ఓ పెయింటర్ తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన కురబలకోటలో గురువారం జరిగింది. ఇందుకు సంబందించి వివరాలు కురబలకోటకు చెందిన నరసింహులు స్థానికంగా వున్న ఓ ఇంటికి పెయింట్ పనికి వెళ్ళాడు. అక్కడ పనిచేస్తుండగా అతన్ని పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన సహచరులు బాధితున్ని వెంటనే కురబలకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అనంతరం అక్కడి నుంచి మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరిక్షించి మెరుగైన చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## భర్త మీద కోపంతో బలవన్మరణానికి యత్నం



మదనపల్లి క్రైమ్, జూన్ 29, మనం న్యూస్ : భర్త మీద కోపంతో ఓ గృహిణి ఉరేసుకుని బలవన్మరణానికి యత్నించిన ఘటన తంబళ్లపల్లి మండలంలో కలకలం రేపింది. పోలీసులు, బాధితురాలు కుటుంబ సభ్యుల కథనం మేరకు మండలంలోని ఆర్ ఎన్ తండా పంచాయితీ, బోనాసివారిపల్లికి చెందిన వై రమణ భార్య వై నిరోషా (25) గురువారం ఉదయం ఇంట్లో భోజనానికి వచ్చిన భర్తకు సెల్ ఫోన్ చూసుకుంటూ భోజనం వడ్డించింది. ఆ సమయంలో పొరపాటున భర్త మీద కూరను పడేసింది. దీంతో ఇద్దరు గొడవపడ్డారు. మనస్థాపం చెందిన నిరోష రూములోనికి వెళ్లిగడియ పెట్టుకుని ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు అప్రమత్తమై గడి తొలగించి ఉరికి వేలాడుతున్న నిరోషాను కిందకు దించి చికిత్స నిమిత్తం హుటాహుటిన తంబళ్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి వెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో 108 వాహనంలో వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు నిరోషాకు మెరుగైన వైద్యం అందించిన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో, కుటుంబీకులు వెంటనే ఆమెను బెంగుళూరుకు తరలించారు. ఘటనపై తంబళ్లపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బక్రీద్ వేడుకలు



కురబలకోట, జూన్ 29, మనం న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ముస్లిం మత ,పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్య ఫలం లభిస్తుందన్నారు.ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహ నీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపు కుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండా లని ఆకాంక్షించారు.స్థానిక ఎస్సై ముబీన్ తాజ్ బక్రీద్ సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

## తాళాలు వెతుకుతుండగా ఢీకొట్టిన లారీ

- ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతు పరిస్థితి విషమం



మదనపల్లి క్రైమ్, జూన్ 29, మనం న్యూస్ : చీకట్లో రోడ్డుపైన జారవిడుచుకున్న ట్రాక్టర్ తాళాలను వెతుకుతున్న రైతును మినీ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమించింది. ములకలచెరువు మండలంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు బాధితుని కుటుంబ సభ్యుల కథనం ఇలా ఉంది. మండలంలోని వేపూరి కోటకు చెందిన రైతు ఆనంద రెడ్డి(40), పొలం వద్దకు వెళ్లి తిరిగి నడుచుకుని ఇంటికి వస్తుండగా దారిలో ట్రాక్టర్ అళాలను చీకట్లో జార విడుచుకున్నాడు. వాటిని సెల్ ఫోన్ టార్చ్ లైట్ వెలుగులో వెతుకుతుండగా, అదే సమయంలో కదిరి వైపు నుంచి మదనపల్లి వైపు వెళుతున్న మినీ లారీ వేగంగా వచ్చి ఆనందరెడ్డిని ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఆనందరెడ్డి తీవ్రంగా గాయపడి, బ్రెముకలు, చేయి విరిగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు బాధితుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు 108సాయంతో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆనంద రెడ్డికి మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో వెంటనే తిరుపతికి వెళ్లాలని సూచించారు. కుటుంబీకులు అతన్ని బెంగళూరుకు తరలించారు. ఘటన సమా చారం అందుకున్న మొలకలచెరువు ఎస్ఐ గాయత్రి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

ములకలచెరువు, జూన్ 29, మనం న్యూస్: ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో 2023/24 విద్యా సంవత్సరానికి 7, 8,9వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు నేడు రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు రాత పరీక్ష రాసేందుకు ఉదయం 9 గంటలకు స్థానిక ఆదర్శ పాఠశాలకు చేరుకోవాలని పరీక్ష సమయం ఉదయం10 నుండి12 వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.

## ఆయుర్వేద వైద్యంపై ఆసక్తి పెరగాలి

- డా.రాందాస్ పిలుపు



బళ్లారి, జూన్ 29, మనం ప్రతినిధి : ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపే ఆయుర్వేద వైద్యం పై ప్రజలలో ఆసక్తి పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మహారాష్ట్రకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామ్ దాస్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని తారా నాథ్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో, కర్మసాఫల్యం – 2023, రెండు రోజుల జాతీయ సెమినార్, వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో మనిషి ఆధునికంగా ఎంత ఎదిగినా ఆరోగ్య సమస్యలు మాత్రం పట్టిపీడిస్తున్న అన్నారు. అల్లోపతి వైద్యంలో కొన్ని వ్యాధులకు శాశ్వతమైన పరిష్కారం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశ విదేశాలలో ఆయుర్వేద వైద్యం పై ఆదరణ పెరుగుతుందని అందుకు ప్రధాన కారణం, ప్రముఖమైన వ్యాధులకు అవసరమయ్యే మందులు ఆయుర్వేదంలో లభించడం అన్నారు. ఆయుర్వేద వైద్యం కోర్సులు ముగించిన డాక్టర్లు కొన్ని సందర్భాలలో అల్లోపతి వైద్యాన్ని సూచించడం విచారకరమని, ఇలాంటి వైద్యులు మానుకోవాలి అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ గానిగర్, మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స విధానాన్ని ఆయుర్వేద వైద్యులు వినియోగిస్తే ఉత్తమ ఫలితం సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో సెమినార్ నిర్మాణ కమిటీ కార్యదర్శి డాక్టర్ రాజేష్ సుగుర్, డాక్టర్ దొడ్డ, బసయ్య , డాక్టర్ శిల్ప, కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ జి ఆర్ వస్త్రద్ లతోపాటు వందవలాదిమంది ఆయుర్వేదిక్ వైద్య విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఆమడగూరులో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు




ఆమడగూరు, జూన్ 29, మనం న్యూస్ : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండగ ముస్లిం సోదరులు తమవంతుగా పేదలకు వస్తు రూపంలో గాని, దానాలు చేసి త్యాగానికి ప్రతీకగా నిలిచే పండగే బక్రీద్ పండగ పండగను పురస్కరించుకుని గురువారం మండలం లోని ఆమడగూరు,మహమ్మదాబాద్, తుమ్మల, చిన్నగానిపల్లి పూల కుం ట పల్లి, లోకోజిపల్లి, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీదు పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తొలత ఉదయాన్నే ఈద్గాలు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ బక్రీద్ పండగ త్యాగాలకు ప్రతీకా అని ఎంతోమంది నిరుపేదలకు సేవ చేసే గుణం బక్రీద్ పండుగ ద్వారానే వచ్చిందని వారు తెలిపారు. బక్రీద్ పండగ త్యాగా నికి కాదు హిందూ ముస్లింల ఐక్యతకు ఈ పండగ ఎంత దోహద పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దల తో పాటు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సర్వే పరిశీలన డిఎల్‌డివో శివారెడ్డి



గోరంట్ల, జూన్ 29, మనం న్యూస్ : జగనన్న సురక్ష సర్వేలో భాగంగా మండల పరిధిలోని కమ్మవారి పల్లి సచివాలయం కమ్మవారి పల్లి, చుండూరు వాండ్లపల్లి గ్రామాలలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు సర్వే చేస్తున్న తీరును డి ఎల్ డి వో శివారెడ్డి ప్రజల గడపగడపకు వద్దకు వెళ్లి పరిశీలించి,జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అందించే ఉచిత సేవలు గురించి వాటి ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగాకమ్మవారిపల్లి సచివాలయంలో డి ఎల్ డి ఓ ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా తో కలిసి సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్స్ కి సమావేశం ఏర్పాటు చేసి జగనన్న సురక్ష సర్వేలో పెండింగ్ ఉన్న వాటన్నిటినీ కూడా నూరు శాతం పూర్తి చేయడంతో పాటు పంచాయతీ కార్యదర్శి,వెల్ఫేర్ వీఆర్వో లాగిన్ లో సంబంధిత వాలంటీర్లు వెంటనే టోకెన్ రైజ్ చేసి, టోకెన్స్ రైజ్ చేసిన వాటన్నింటికీ వాలంటీర్లు ప్రజల నుంచి డాక్యుమెంట్ కలెక్ట్ చేసుకుని డిజిటల్ అసిస్టెంట్ తో సర్వేస్ రిక్వెస్ట్ కూడా రైజ్ చేయించాలని, అలాగే జగనన్న సురక్ష క్యాంపు జరిగే రోజుకి ప్రజలకు అందిచల్సిన అన్ని సర్వీసులకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## పాండురంగడికి విశేష పూజలు



బళ్లారి, జూన్ 29, మనం ప్రతినిధి : నగరంలోని రేడియో పార్క్ వద్ద వెలిసిన రుక్మిణి పాండురంగ ఆల యం లో తొలి ఏకాదశి విశేష పూజలు వేడు కలుగా జరిగాయి. తెల్లవారుజామున అర్చకులు రుక్మిణి పాండురంగ మూల విగ్రహాలకు నిర్మాల్యవిసర్జన, అభిషేకా దులు నిర్వహిం చి, విశేషాలంకరణలు గావించారు. ప్రథమ ఏకాదశిని పుర స్కరించుకొని వివి ధ ప్రాంతాలకు చెం దిన భక్తులు స్వామి వారి దర్శనం పొందారు.

# జగనన్న లేఅవుట్ హుష్ కాకి

- కలెక్టర్‌గారు.. మీరైనా స్పందించాలని ప్రజల మనవి
- అధికారుల అలసత్వం.. నాయకుల మూర్ఖత్వం
- అర్ధాంతరంగా ఆగిన ప్రభుత్వ భవనాలు
- కంకర క్వారీ పాగా!
- ప్రభుత్వ నిధులు వృధా
- బాధ్యత ఎవ్వరిదన్నదే మిగిలిన ప్రశ్న!





చిలమత్తూరు, జూన్ 29, మనం న్యూస్ : అసమర్థ నిర్ణయాలున్నచోట అభివృద్ధి ఆమడ దూరం పారిపోతుందనేది నగ్నసత్యం. అలాంటి సంఘటనే ఇది. ప్రశ్నించే వాడు లేకపోవడంతో... సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడిచారు. గాంధీజీ గ్రామస్వరాజ్యం కలలకు పాతరేశారు. అధికారుల, స్థానిక నాయకుల ఇష్టారాజ్యానికి సచివాలయం సచ్చుపడింది. ఆర్బీకే రోధిస్తోంది. జగనన్న కాలనీ హుష్ కాకి అయ్యింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికీ, స్థానిక నేత వన్ మ్యాన్ షోకి ప్రభుత్వ నిధులు బూడిదలో పోసిన పన్నీరైందనడానికి సజీవ సాక్ష్యం ఇది. అంతటితో ఆగకుండా ఆ స్థానిక నాయకుడే కంకర క్వారీకి రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించడమే కాకుండా దగ్గరుండి సకల సౌకర్యాల కల్పన చూసుకున్నాడు. మరో ఘనకార్యమేమంటే ఆర్బీకే ద్వారా రైతులకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ సబ్సిడీ ట్రాక్టర్ క్వారీ నీటి సరఫరాకు అంకితమైంది. ఇదంతా ఎక్కడ? ఎందుకిలా? మనం ప్రత్యేక కథనం.

చిలమత్తూరు మండల పరిధిలోని చాగలేరు గ్రామపంచాయితీలో జరుగుతున్న తతంగమిది. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థకి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా పంచాయతీకి సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్ మంజూరయ్యాయి. అయితే ఊరికి దగ్గరగా ప్రభుత్వ భూమి లేదనే నెపంతో ఎక్కడో దూరంగా అందులోను గుట్టల్లో 198–2 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిని గుర్తించి హడావుడాగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇది పంచాయతీ కేంద్రానికి కిలోమీటర్ పైన దూరం ఉండడమే కాకుండా ఎలాంటి రోడ్డు, నీళ్లు, కరెంట్, సౌకర్యం లేనటువంటి గుట్టల్లో, వంకల్లో ఉంది. సాయంకాలం ఆరు దాటితే ఒక్క మనిషి కూడా అటువైపు వెళ్ళడు. పంచాయతీలోని మిగతాగ్రామాలకు దాదాపు 8 కిలోమీటర్ల నుంచి 10 కిలోమీటర్ల వరకు దూరం ఉంది. ఇలాంటి పరిస్థితిలు ఉన్నా రెవెన్యూ అధికారులకు ముందుచూపు లేకపోవడంతో స్థానిక ప్రజలందరూ ఊహించినట్టుగానే నిర్మాణాలు నిలిచిపోయాయి. నియోజకవర్గ బాధ్యులు కూడా ఇక్కడి పరిస్థితితు లు పరిశీలించకుండా స్థానిక నాయకుల మాటలు విని 'మమ' అన్నట్లు తలూపడంతో ప్రభుత్వ నిధులు గంగలో కలిసిపోయాయి. స్థానిక నేత ఒకరు ఎవ్వరి మాట వినకుండా ఇష్టారాజ్యాంగ వ్యవహరించడంతో ఈ రోజు ఈ దుస్థితి తలెత్తింది. సచివాలయం, ఆర్బీకే నిర్మాణాలు ఫిల్లర్ల స్థాయి వరుకు చేసి నిలిపివేశారు. కాంట్రాక్టర్లు కొంత వరకు బిల్లు చేసుకుని మిగిలిన మొత్తానికి ఎదురు చూపులు చూస్తున్నారు. పంచాయతీ ప్రజలు వ్యతిరేకించినా కాంట్రాకర్లు మొండివైకిరితో ముందుకుపోయి నానా తంటాలు పడుతున్నారు.

### జగనన్న కాలనీ లేచిపోయింది!

ఇంతటితో ఆగకుండా జగనన్న కాలనీ ఏర్పాటుకు అనుమతించారు. కాలనీలో ఒకటిన్నర సెంటుతో దాదాపు 40 సైట్లు వేశారు. అందులో సగం వరకు లబ్దిదారులకు పంపిణీ చేసి మిగతావాటి కోసం అర్హత ఉన్నవారు అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు. లేహౌట్ వేయడానికి, రాళ్లు పాతడానికి ప్రభుత్వ నిధులు భారీగానే ఖర్చుపెట్టారు. లేహౌట్ కు రోడ్డు లేకపోవడంతో ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు వేశారు. ఈ రోడ్డు కూడా అసంపూర్ణంగా వేయడంతో నిధులన్నీ వంక పాలయ్యాయి. అయితే ఊరికి దూరంగా ఉండడంతో ఇళ్ల లబ్దిదారులు కట్టుకోవడానికి మక్కువచూపలేదు. అయితే ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తుందని మూడో ఆప్షన్ చెప్పడంతో పాటు ' మేము ఇల్లు కాదు నిర్మిస్తున్నది ఏకంగా ఊళ్లే నిర్మిస్తున్నాము' అనే ప్రకటనతో కొందరు లబ్దిదారులు ముందుకు వచ్చి ఇంటిపాయాలు తీశారు. వారికి కచ్చితంగా కాలనీ ఏర్పాటు చేస్తామనే భరోసా ఇచ్చేవారు లేకపోవడంతో అవీ అంతటితో ఆగిపోయాయి. దీంతో లబ్దిదారులకు కుచ్చుటోపీ మిగలగా, ప్రభుత్వ నిధులకు గండి పడింది.

### పక్కనే కంకర క్వారీ ఏర్పాటు!

ప్రభుత్వ భవనాలు, జగనన్న లేహౌట్ పక్కనే కంకర క్వారీ ఏర్పాటు చేశారు. గుడ్డు ముందా కోడి ముందా అన్నచెందంలో క్వారీకి ముందు అనుమతించారో, ప్రభుత్వ భవనాలకు ముందు ఫర్మిషన్ ఇచ్చారో తెలియాల్సి ఉంది. ఏ నాయకుడైతే ఎవ్వరి మాట వినకుండా భవనాలను, లేహౌట్ ను అక్కడే ఏర్పడేటట్లు చేసాడో, అదే నాయకుడు కంకర క్వారీ ఏర్పాట్లు కూడా ముందుండి చేయడం విశేషం.

### గడప గడపకూ ప్రభుత్వంలో సమీక్ష లేదు.

ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచా ర్జ్ మహమ్మద్ ఇక్బా ల్ జనవరిలో గడ ప గడపకూ మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశా లు ప్ర కారం ప్రోగ్రాం ప్రారంభించే ముందు అక్కడ ఏఏ సమస్యలు ఉన్నాయో స మీక్షించి నిధులు విడుదలకు ప్రపోజల్ పెట్టాలి. కానీ స్థానిక నాయకుల మీదు న్న నమ్మకంతో తూతూ మంత్రం గా గడపగ డపకు ముగించేశారు. ఎమ్మెల్సీకి స్థానికులు ఈ సమస్యే కాకుండా ఏ సమస్యా చెప్పలేదు. దీనికి కారణం' ప్రశ్నించి చిక్కుల్లో పడడం కంటే వదిలేస్తే ఏ గొడవా లేదు కదా' అని వాపోతున్నారు.

### రైతు భరోసా ట్రాక్టర్ కంకర క్వారీలో...

రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉండాలని భావించి రైతు భరోసా కేంద్రాలకు సబ్సిడీకి ట్రాక్టర్లను సరఫరా చేసింది. ఈ సబ్సిడీ ట్రాక్టర్లు సచివాలయ పరిధిలోని రైతులందరికీ ఉపయోగ పడేలా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు. కానీ చాగలేరు రైతు భరోసా కేంద్రం సబ్సిడీ ట్రాక్టర్ మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగమూ లేకపోవడమే కాకుండా కంకర క్వారీలో నీటి సరఫరాకు అంకితమైపోయింది. ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికైనా స్పందించి పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దుర్వినియోగం అయిన నిధులను బాధ్యులనుంచి రీకవరీ చేయాలని వేడుకొంటున్నారు. ఇలాం టి నిర్లక్ష్యపు నిర్ణయాలు తీసుకోకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఒకేరోజు రెండు పండగలు.. ఆలయాలు, ఈద్గాల్లో భక్తుల రద్దీ



గోరంట్ల, జూన్ 29, మనం న్యూస్ : తెలుగు రాష్ట్రాలలో ఆధ్యాత్మిక శోభ కనబడుతుంది. తొలి ఏకాదశి, బక్రీద్ పండగలు ఒకే రోజు కావడంతో ప్రార్థనలు, పూజలతో భక్తులు నిమగ్నమైపోయారు. ఆలయాల వద్ద భక్తులు మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. అలాగే తొలి ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం నుంచే దేవాలయాలకు భక్తులు క్యూకట్టారు. మండల పరిధిలో కమ్మవారి పల్లి పంచాయతీలో శుక్రవారం ఎర్రయ్య గారి పల్లి శ్రీ చెన్నకేశవ స్వామి పుట్ల పర్వ మెత్సవ కార్యక్రమం, వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లిలో గ్రామంలో శ్రీ బూద లింగేశ్వర స్వామిని పల్లకిలో ఊరేగిస్తూ జ్యోతుల మెత్సవ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పుట్టగుండ్ల పల్లి పంచాయతీ గుంతపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవాల వేడుకలు గురువారం నుండి శనివారం వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా 29 వ తేదీ గురువారం జ్యోతుల ఊరేగింపు కార్యక్రమం.30 వ తేది శుక్రవారం బండ్ల కార్యక్రమం.,01వ తేదీ శనివారం ఉట్ల పరుస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భక్తాదులు మండల పరిధిలోని చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారికి కపకు పాత్రులు కావలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ముస్లిం మైనార్టీ సోదరులు పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డునున్న ఈద్గా మైదానంలో మరియు మసీదులలో ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ముస్లింల ప్రధాన పండగలు రెండని,ఒకటి రంజాన్.రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జుహా, లేక బక్రీద్ అని కూడా అంటారని,ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హేజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను జరుపుకుంటామని, ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు చేయవలసి ఉంటుందని,ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారని,బక్రీద్ రోజు ఉదయం నమాజ్ చేయడంతో ఈ పండుగ ప్రారంభమవుతుందని,ఈ సంతోషకరమైన సందర్బాలలో పేదలకు సహాయం చేయాలని ఇస్లాంలో పేర్కొన్నారని,బక్రీద్ బక్రీద్ పండుగ రోజున ఏ జంతువును బలి ఇచ్చినా దాని మాంసాన్ని మూడు భాగాలుగా కోయాలి. ఈ 3 భాగాలలో కొంత భాగాన్ని పేదలకు పంచాలి. రెండవ భాగాన్ని బంధువులకు పంచి, మూడవ భాగాన్ని ఇంటి వార ఉపయోగించాలనే సంప్రదాయం ఉందని,బక్రీద్ ముస్లిం సమాజానికి పవిత్రమైన పండుగ, ఇబ్రహీం త్యాగం, అల్లాకు విశ్వాసుల భక్తిని నిరూపణ చేసే రోజని మత పెద్దలు తెలిపారు. స్థానిక పోలీసులు ఆలయాలు, మసీదుల దగ్గర పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛానీయ సంఘటనలు జరుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఒకే రోజు హిందూ–ముస్లిం పండగలు రావడం సంతోషంగా ఉందని పలువురు తెలిపారు.

## త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ ఆచరణ

- సామూహిక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి. బి నాగేంద్ర



బళ్ళారి, జూన్ 29, మనం ప్రతినిధి : సమాజంలో ప్రతి ఒక్కరూ స్వార్థ చింతనను మాని, సేవ మన భావం పెంచుకునేందుకు, దోహదపడే, త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే బక్రీద్ పండుగ అని రాష్ట్ర యువజన సేవా క్రీడా విభాగం, జిల్లా ఇన్చార్జి మంత్రి బి నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానంలో, బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి తో కలిసి సామూహిక ప్రాంతంలో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం మంత్రి మాట్లాడుతూ, సేవా మనోభావాలకు ప్రతిరూపం, త్యాగానికి మరో రూపమే బక్రీద్ పండుగ అని, బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు హిందువులతో కలిపి పండుగ జరుపుకోవాలని కోరారు. మంత్రి బి నాగేంద్ర ముస్లిం సోదరులతో కలిసి తెల్లటి టోపీని ధరించి కలిసి ప్రార్థనలు చేయడంవిశేషంగా కనిపించింది. బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సైతం సామూహిక ప్రార్థనలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సర్దార్ గంగా జిల్లా పోలీస్ విభాగం శాంతి పద్ధతులు కాపాడే విధంగా భాగంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా బుడ, మాజీ అధ్యక్షుడు, హుమయూన్ ఖాన్, లతోపాటు పలువురు ముస్లిం నాయకులు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

- హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు వసుంధర

బుక్కరాయసముద్రం, జూన్ 29, మనం న్యూస్ : ఏలూరు జిల్లా నూజివీడు నందు జరిగే అంతర్ జిల్లాల –18 జూనియర్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుక్కరాయసముద్రం విద్యార్థిని కీర్తన 10వ తరగతి జిల్లా ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచడంతో అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 29-06-2023 నుండి 02-07-2023 వరకు జరిగే అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ లో పాల్గొంటుందని గోపాల్ రెడ్డి పిడి తెలిపారు పాఠశాల తరపునుండి కీర్తన ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వెలిబుచ్చి విజయంతో తిరిగి రావాలని ప్రధానోపాధ్యాయులు వసుంధర తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కీర్తనకు లలితమ్మ పిడి మరియు ఉపాధ్యాయ బందం అభినందించారు.

# బస్సుయాత్రకు స్పందన కరువైంది

- ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకే దుష్ప్రచారం
- అబద్దాలతో ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని చూస్తున్న ప్రతిపక్షాలు
- పవన్ కళ్యాణ్ చేస్తున్న వారాహి యాత్ర అర్థం లేనిది
- యువగళం పాదయాత్ర పచ్చి అబద్దాలతో సాగుతోంది
- జగనే మరో 30 ఏళ్ళు సీఎంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

బెలుగుప్ప/ఉరవకొండ, జూన్ 29, మనం న్యూస్ : 'భవిష్యత్తుకు గ్యారంటీ' అంటూ తెదేపా నాయకులు చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుంచి ఆదరణ కరవైందనీ ఎక్కడ చూసినా సభలకు జనం లేక పేలవంగా సాగుతోందని ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బెలుగుప్ప మండలం తగ్గుపర్తి గ్రామంలో రెండవ రోజు గురువారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను చెబుతూ ప్రజలకు జరిగిన మేలును వివరించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు తన ఉనికి కోల్పోతుండడంతో ప్రజల్లో తాము ఉన్నామని చెప్పుకునేందుకే బస్సులు యాత్రని చేస్తున్నారని ఎద్దవా చేశారు.ఎక్కడ చూసినా బస్సు యాత్రకీ జనం లేక పేలవంగా సాగుతోందన్నారు. టీడీపీ బస్సు యాత్ర ద్వారా ప్రజల వద్దకు వెళ్లాలని చూస్తున్న వీరిని ప్రజలు ఏమాత్రం పట్టించుకోవ డం లేదన్నారు. బస్సు యాత్ర అట్టర్ ప్లాప్ యాత్రగా అయిందన్నా రు.జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షా లు,ఎల్లో మీడియా నిత్యం దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శిం చారు. ఎలాగైనా సరే పచ్చి అబద్దాలు చెప్పి ప్రజలను తమ వైపుకు తిప్పు కోవల ని ప్రతిపక్ష పార్టీలు కుయుక్తులు పన్నుతున్నాయని చెప్పారు.అం దులో భాగంగానే టీడీపీ బస్సు యాత్ర, పవన్ వారాహి, లోకేష్ యువ గళం సాగుతున్నాయన్నారు.వీరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైస్సార్సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. ఒకవైపు సామాన్యులే కాకుండా టీడీపీ సానుభూతి పరులు సైతం ప్రభుత్వం చేస్తున్న మంచిని మెచ్చుకున్నారని కానీ ఆ పార్టీ నేతలకు మాత్రం జగన్ ఏమి చేసినా తప్పుగానే కనిపిస్తోందన్నారు.ఇక పవన్ కళ్యాణ్ ఏ లక్ష్యం తో వారాహి యాత్ర చేస్తున్నాడో ఆయనకే తెలి యడం లేదని వారాహి యాత్ర అర్థం లేనిదిగా పేర్కొన్నారు. జగన్ పాలనలో కులాలు, మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ప్రతి ఇంటి గడప వద్దకే ప్రభుత్వ పాలన వెళుతోందని వెల్లడించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం వారి ఇంటి వద్దకే వెళ్లి పరిష్కారం చేస్తోందని చెప్పారు. గడప గడపకు వెళ్లిన సమయంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు కొనియాడుతున్నారని విశ్వేశ్వరరెడ్డి అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిఫలం బక్రీద్ పండుగ

- ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్న బక్రీద్ సంబరాలు

నందికొట్కూర్, జూన్ 29, (మనం న్యూస్) : నందికొట్కూర్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో మసీదులలో ఈద్గాలాలో. ఈమమ్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి నూర్ ఈ సందర్భంగా త్యాగాల పండుగ బక్రీద్ .. బక్రీద్' పండుగ అసలు పేరు- ' ఈదుల్ - అద్ హా' అంటే "త్యాగాల ప్రతిఫలం పండుగని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి ప్రవత్తిలో "దాన గుణాన్ని" "త్యాగ నిరతిని" పెంపొందించటానికి "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగింద న్నారు. త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. మాన్నన్ దానికి కారణం ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గర వారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశం, అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి. అమితంగా



ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి. అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి. ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా-ద్వేషాలను బలి ఇవ్వాలి. వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి.. చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలని కోరారు. త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటమనే ప్రక్రియకు, సార్థకత, చేకూరుతుందని దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తూ, హఫీజ్ మన్నన్. నూర్ తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరి



నొకరు లింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పేదలు, అనాధలకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి, జూన్ 29, మనం న్యూస్ : నంద్యాల భాను సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవి కాంత్ బాబు ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా గుడి దగ్గర రోడ్ల పక్కన నివసిస్తున్న దిక్కులేని అనాధలకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవరగుట్టు దస్తగిరి సాహెబ్ జ్ఞాపకార్థం బక్రీద్ పర్వదినం, తొలి ఏకాదశి, పండుగ సందర్భంగా అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన దాత దేవరగుట్టు మాబుబాష కు హదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. భాను సొసైటీ అధ్యక్షులు లయన్ ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఈ 90వ సేవ కార్యక్రమం విజయవంతం కావడం చాల సంతోషంగా ఉంది. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం వలన 90 సేవ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి భాను సొసైటీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు విజయ్ పాల్, అజయ్, హనుమంతు, ఎద్దుల రామకష్ణ, పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక



వెల్దుర్తి, జూన్ 29, (మనం న్యూస్) : కర్నూల్ పట్టణంలో జరిగిన ఏపీ ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ అధ్యక్షతన వెల్దుర్తి మండలం కమిటీ ప్రక టించారు. వెల్దుర్తి మండల అధ్యక్షులుగా యల్లకష్ణ, మం డల యువ సేన అధ్యక్షులుగా మధు, మండల ఉపాధ్యక్షు లుగా పెద్ద రంగడు, ప్రధాకార్యదర్శిగా పుల్లయ్య, కార్యద ర్శులు గా ఈశ్రయెలు తిరుపాలు హనుమంత్ తో పాటు తదితరులను ఎకగ్రీవంగ ఎన్నుకొన్నారు. వీరి ఎన్నిక పట్ల మండలానికి చెం దిన గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలిపి అభినందిచారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



నందికొట్కూరు టౌన్, జూన్ 29, (మనం న్యూస్): పట్టణంలో గురువారం కర్నూల్ రోడ్డు మార్గంలో ఉన్న ఈదుగా పరిసర మైదానంలో ముస్లిం ప్రజలు, మత పెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన ప్రార్థన వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలలో రబ్బాని గ్రూప్ అధినేత అల్-హాజీ- హాజీ మహబూబ్ సాహెబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, మత పెద్దలు పాల్గొ న్నారు. అనంతరం రబ్బాని గ్రూప్స్ అధినేత అల్-హాజ్-హాజీ మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ అనునది త్యాగానికి ప్రతీక అని ప్రపంచంలోనే ప్రజలు శాంతి సామర స్యాలతో సుభిక్షంగా ఉండాలంటూ ప్రార్థన వేడుకల్లో అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెంది న ముస్లిం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్



- కలెక్టర్

నంద్యాల ప్రతినిధి, జూన్ 29, మనం న్యూస్ : నంద్యాల జిల్లాలో పండగ రోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి నూతన వరవడిని రెడ్ క్రాస్ కలెక్టర్, ఎస్పీ సష్టించారు. త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ రోజున రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని భీమవరం రోడ్డులో గల పాత ఈద్గా నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా , పాత ఈద్గా మసీదు కమిటీ చైర్మన్ మన్ ఇయర్ ఖలీల్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ



రక్తదాన శిబిరంలో వైద్య విధాన పరిషత్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జఫ్రుల్లా , నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగేశ్వరరావు , నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వర రావు , కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, నంద్యాల మండల సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ సోహెల్ , డీఎఫ్ఓ రాజు నాయక్ , రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్స్ సద్దాం , బాబా , దాదా , మురళి హుస్సేన్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక అయినా పవిత్ర బక్రీద్ పండగ రోజున త్యాగానికి ప్రతిరూపంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సంస్థను అందరూ హర్షించారు.ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి తో పాటు ఆయన కుమారులు దాదాపు 20 మందికి పైగా ముస్లిం యువకులు రక్తదానం చేశారు.

# వైసీపీతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

- మిద్దే శివరాం

నంద్యాల ప్రతినిధి. జూన్ 29, మనం న్యూస్ : కష్టనష్టాలను లెక్క చేయకుండా. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2024 లో తిరిగి అదికారంలోకి వస్తారని శాంతి రామ్, ఆర్జీఎం విద్యాసంస్థల ఎం.బీపడి శివరాం అన్నారు. శాంతి రాం, ఆర్జీయం విద్యాసంస్థల తరపున నంద్యాల జిల్లా ప్రజలకు తొలి ఎకాదశి బక్రీద్ శుభాకాంక్షలు తెలియ చేసిన ఎండీ శివరాం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పై నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను తెలియచేశారు. ఎన్నో ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్న సంస్థల చైర్మన్ డా. శాంతిరాముడు తనయుడిగా ఇప్పటికే విద్యా , వ్యాపార రంగాలలో ఎన్నో విజయాలు సాధించిన మిద్దే శివరాం అంటే జిల్లా వ్యాప్తంగా తెలియని వారుండరు. ఈ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై మీడియా ప్రశ్నించినపుడు నిక్కచ్చిగా తన అభిప్రాయం. వ్యక్తం చేశారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లైన నవరత్నాలను అమలు చేస్తున్న తీరు ముఖ్యమంత్రి చిత్తశుద్ధి కి నిదర్శనమన్నారు. ముఖ్యంగా సామాజిక పింఛన్లను పెంచిన తీరు, వాలంటీర్ల వ్యవస్థ. ద్వారా ఇంటి వద్దకే వెళ్ళి



వద్దులకు అందిస్తున్న తీరు.ప్రశంసనీయమని అన్నారు. అలాగే అమ్మ ఒడి విద్యా దీవెన, అరోగ్య శ్రీ అమలు చేస్తున్న తీరు, ప్రజ సంక్షేమం పట్ల జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు. ఇటీవల విశాఖ లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో సుమారు 13.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు ముఖ్యమంత్రి చేసిన కషి చొరవ, నిజంగా అభినందనీయమన్నారు.ఎన్నో సవాళ్ళను ధీటుగా ఎదుర్కొంటూ, రాష్ట్ర సర్వతోముఖాభివద్ధికి కషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

# కోడుమూరు సమస్యలు తీరడానికి ఇంకా ఎన్నేళ్లు ?

- వేల్పుల గోపాల్

కోడుమూరు, జూన్ 29, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ కోడుమూరు అసెంబ్లీ నాయకుల సమావేశంలో వేల్పుల గోపాల్ మాట్లాడుతూ కోడుమూరు అసెంబ్లీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ప్రజల సంక్షేమం కానీ గ్రామీణ రోడ్ల వ్యవస్థ కాని గ్రామీణ నీటి వసతి కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మన కోడుమూరు అసెంబ్లీలో వున్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు గెలిచినవారు. కానీ అధికారులు కానీ ప్రజల ఘోష వ్యసా ఎవరికి అంటీ అంటనట్టుగా వ్యవహరిస్తున్నారు. కనుక ఎన్నో దఫాలుగా కాంగ్రెస్ టిడిపి వైయస్సార్ పార్టీలను చెందిన వారిని ఎమ్మెల్యేలుగా చేసిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. గనుక ఒకసారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇచ్చినచో కోడుమూరు అసెంబ్లీ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగిస్తారని కోరుకుంటూ ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా భారతీయ జనతా పార్టీ నాయకులు ఎల్లవేళలా మీకు వెన్నుదన్నుగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో బైరెడ్డి శంకర్ రెడ్డి ఓ బి సి నాయకులు మురళినాయుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మధు పరశురాముడు మండల అధ్యక్షులు బేస్తఈరన్న మల్లేష్ నాయుడు పరశురామ్ మహేంద్ర అశోక్ ధనుంజయ ఆనంద్ భాస్కర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు ఇప్పిస్తామని, మోసాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు

- ఉద్యోగాల కోసం ఎవరికీ డబ్బు ఇవ్వొద్దు
- మోసం చేస్తున్న వారిపై చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, జూన్ 29, మనం న్యూస్ : ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు వసూలు చేసి, మోసాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులను నమ్మవద్దని, డబ్బు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలు చేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ డబ్బు ఇవ్వొద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం లో ఏ రిక్రూట్మెంట్ అయినా నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేయడం జరుగుతుందన్నారు. రెగ్యులర్ ఉద్యోగాలు అయినా, ఔట్ సోర్సింగ్ అయినా, కాంట్రాక్టు పోస్ట్ లు ఏవైనా కూడా ప్రజలకు తెలిసే విధంగానే నియామకాలు చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ పేరు చెప్పి గానీ, ఇతర ఉన్నతాధికారుల పేరు చెప్పి గానీ డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిని నమ్మొద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా ఎవరైనా చెపితే తమ దష్టికి తీసుకురావాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. మోసం చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్ లో చీటింగ్ కేసు నమోదు కలెక్టర్ పేరు చెప్పి ఖజానా శాఖలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఇప్పిస్తామని మోసం చేస్తున్న కర్నూలు నగరానికి చెందిన బి.క్యాంపు నివాసి వైడూర్య అనే మహిళపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. డబ్బు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న విషయం జిల్లా కలెక్టర్ దష్టికి రావడంతో ఆమె పై కేసు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ట్రెజరీ అకౌంట్స్ అధికారి రామచంద్ర రావు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో వైడూర్య అనే మహిళ పై చర్యలు తీసుకోవాలని గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు 420 ఐపిసి సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి ఫిర్యాదును 253/2023 గా రిజిస్టర్ చేశారు. ఈ విధంగా మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు..

## సీపీఐ మంత్రాలయం మండల నాయకులు డిఎం ఎల్లప్ప మృతికి సంతాపం

- యల్లప్ప మృతి పార్టీకి తీరని లోటు
- బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి

కర్నూలు సిటీ, జూన్ 29, మనం న్యూస్ : మంత్రాలయం మండల కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకుడు డి.ఎం.ఎల్లప్ప అకాల మతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎల్లప్ప పార్టీ ప్రజా సంఘాల కార్యక్రమాల్లో, ఉద్యమాల్లో చురుకుగా పనిచేశాడని. ఈయన పేద ప్రజల సమస్యల పట్ల రైతుల, సమస్యల పరిష్కారం కోసం కషి చేశాడని, కష్టజీవుల పార్టీ సిపిఐ పార్టీకి అండగా నిలిచి జీవిత చరమాంకం వరకు పోరాటం చేశాడు. ఈయన కషి వల్ల మంత్రా లయం, చుట్టుప్రక్కల గ్రామాల్లో సిపిఐ పార్టీకి మంచి పలుకుబడి, ప్రతిష్టలు వచ్చాయి. ఈయన మతి పార్టీకి తీరనిలోటని ఈయన మతికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు



కర్నూలు సిటీ, జూన్ 29, మనం న్యూస్ : తొలి ఏకాదశి రోజున ఎరుకల ఆరాధ్యుడు, విలు విద్యలో సాటి లేని వీరుడు, మాట తప్పని మడమ తిప్పని యోధుడు, మనువాధుల కుట్రలకు బలి అయిన గిరిజన జాతి ముద్దుబిడ్డ ఏకలవ్యుని జయంతి వేడుకలు కర్నూలు నగరంలో గల ఎరుకల హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కావేటి మద్దిలేటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు మాట్లాడుతు ఎరుకలలో ఆత్మ ధైర్యం నింపిన ఏకైక వ్యక్తి ఏకలవ్యుడు. పురాణాలలో చెప్పినట్టుగా విలు విద్యలో గురువు ను మించిన శిష్యుడు ఎవరిని అడిగితే ఏకలవ్యుడు అని పురాణాలూ చెప్పగలవు, ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలు జరుపుతున్నట్లే ఏకలవ్యుడి జయంతి కూడా ప్రభుత్వమే జరపాలని, ఎరుకలకు రాజకీయ రంగంలో ప్రాధాన్యం కల్పించాలని, విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ తాలూకా అధ్యక్షులు ఎరుకల పరుశరాముడు, ఎరుకల బాలు, రమణయ్య సోము తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న టిజి భరత్



కర్నూలు సిటీ, జూన్ 29, మనం న్యూస్: కర్నూల్లోని ముస్లిం సోద రులందరూ బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకు న్నట్లు కర్నూలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా కర్నూలు నగరంలోని పాత ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో టిజి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బాధలు, త్యాగాలు స్మరించుకుంటూనే ఎన్ని కష్టాలు ఎదురైనా జయించుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు టిజి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బక్రీద్ పండగ

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



హోళగుంద, జూన్ 29, మనం న్యూస్ : హోళగుంద మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా స్థానిక పెద్ద మసీదు నుండి తకబీర్ పఠిస్తూ, ర్యాలీతో ఈద్గా చేరుకున్నారు.ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మౌల్వీలు ఉపన్యాసిస్తూ, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపిన మార్గంలో పయనించాలని, సాటి మానవుల పట్ల ప్రేమ దయా వంటి సద్గుణాలు కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోళగుందతో పాటు మండల పరిధి లోని ఆయా గ్రామాలలోనూ పండగ వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హోళగుంద ఎస్సై శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీశైలంలో నేడు మల్లన్న స్వామికి సహస్ర ఘట్టాభిషేకం



శ్రీశైలం, జూన్ 29, మనం న్యూస్ : శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీశైల మల్లికార్జున స్వామి వారికి వైభవంగా సహస్ర గట్టాభిషేకం మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ, చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, ఆలయ ఈవో లవన్న నిర్వహించారు ముందుగా అర్చక స్వాములు పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి పాతాళ గంగ నుంచి నది జలాలు తీసుకువచ్చి మంగళ వాయిద్యాలు నడుమ పాతాళగంగ నుండి ఆలయం వరకు జలాలను ఊరేగింపుగా తీసుకొని ఆలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, మంత్రి కొట్టు సత్యనారాయణ కమీషనర్ సత్యనారాయణ దంపతులు రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని సంకల్పంతో ఈ సహస్ర ఘట్టాభిషేకాన్ని నిర్వహించారు వేదమంత్రాలతో శ్రీశైలం మారుమోగుతుంది ఈరోజు అంతా శ్రీ స్వామి అమ్మవార్లు జలంలోనే ఉంటారు ఈ సహస్ర గట్టాభిషేకం నిర్వహిస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా ఆర్థిక సేవలను నిలుపుదల చేసి మరల రేపు ఉదయం అన్ని ఆర్థిక సేవలు పున ప్రారంభం అవుతాయి అంతవరకు స్వామి వారు నీటి జలములో ఉంటారు దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకుంటున్న భక్తులు.

## శ్రీశైలంలో దేవాదాయశాఖ మంత్రి కొట్టు హాట్ కామెంట్స్

శ్రీశైలం, జూన్ 29, మనం న్యూస్ : మాకు తొడలు కొట్టి మీసాలు తిప్పడం రాదు పవన్ నాయకుడంటే ఆదర్శం కావాలి జగన్ మీద వ్యక్తిగత విమర్శలు చేయడం కాదని, మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పవన్ 4 వివాహాల గురించి చెప్తున్నారని చెపుతూ మీరు 40 చేసుకోండి అని యువతకు సందేశంతో ఆడపిల్లల తల్లిదండ్రులు బాగోద్వేగానికి గురవుతున్నారు. పవన్ ను అనుసరించే వేలాదిమంది అనుచరులను రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడతాడు, రాజకీయ పార్టీ నడపాలంటే భాషా ఆలోచన మార్చుకోవాలి 14 సం పాలన చేసిన చంద్రబాబు గురించి ఏరోజైనా ఎత్తి చూపాడా చంద్రబాబుకు వత్తశు పాలకడం తప్ప, కాపుల ద్రోహి, రంగహత్యను, ముద్రగడ పద్మనాభన్ని అన్యాయం చేసిన చంద్రబాబుని పవన్ నెత్తిన పెట్టుకోవడం కరెక్ట్ కాదు. పవన్ అసెంబ్లీలోకి వెళ్లాలంటే చంద్రబాబు కాదు నిర్ణయించాల్సింది ప్రజలు నిర్ణయించాలి. ప్రభుత్వ పనితీరు బాగోలేదని చెప్పాల్సింది నారా చంద్రబాబు,లోకేష్ కాదు ఏపీలోని 5 కోట్ల 30 లక్షల మంది ప్రజలు, కేంద్ర ప్రభుత్వం నిధులను సద్వినియోగం చేసుకుంటున్న రాష్ట్రం, కేంద్రం ఏపీకి నిధులు అరకొర ఇస్తున్నారు సమద్ధిగా ఇవ్వడం లేదు లోటు బడ్జెట్ కూడా మొన్న సీఎం చొరవతో 9 సంవత్సరాల తర్వాత ఇచ్చారు. చంద్రబాబుకు దళితులు అంటే అసహ్యం దళితులుగా పుట్టాలని కోరుకుంటారా అని బాహాటంగా అవమానించి కవర్ చేసుకోవడానికి చెప్పే మాటలను దళితులు క్షమించరని మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.

## ప్రముఖ న్యాయవాది వెంకట రెడ్డి మృతి

- నివాళులర్పించిన ప్రముఖులు



నందికొట్కూరు, జూన్ 29, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలో ప్రముఖ న్యాయవాది రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ముఖ్య సన్నిహితులు వెంకటరెడ్డి (58) బుధవారం మతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , వైకాపా యువ నాయకులు చంద్రమౌళి , నందికొట్కూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులు కాటేపోగు భాస్కర్, న్యాయవాదులు వెంకట రాముడు, వెంకటేష్, వి ఎన్ సత్యనారాయణ, రహంతుల్లాలు వెంకట రెడ్డి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పలువురు ప్రముఖులు, వారి బంధువులు, మిత్రులు, ఆత్మీయులు ఓదార్చి ధైర్యం చెప్పారు.

## అంగరంగ వైభవంగా బక్రీద్ పండగ

- త్యాగానికి ప్రతిఫలం బక్రీద్ పండుగ : ఎస్వీ మోహన్ రెడ్డి

కల్లూర్, జూన్ 29, (మనం న్యూస్) : బక్రీద్ పండుగను పురస్కరించుకొని, కర్నూల్ నియోజకవర్గం ముస్లిం సోదరి, సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ నగరం లోని కొత్త ఇదిగా దగ్గర గురువారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరుల ఆత్మబంధువు అయినటువంటి ఎస్వీ మోహన్ రెడ్డి పాల్గొనడం ఎంతో శుభదాయకమన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ, హాజరత్ ఇబ్రహీం( ఆ.స) కుమారుణ్ణి బలి ఇవ్వడానికి సిద్ధం కాగా కుమారుని స్థానం లో అల్లాహ్ ఆజ్ఞతో తుంబ (పొట్టేలు) బలి కావడం అందుకు ప్రతీకయే బక్రీద్ పండుగ, మతసామరస్యానికి ప్రతీక కర్నూలు పట్టణం లోని ముస్లిం హిందూ సోదరులు, ముస్లిం సోదరులతో కలిసి కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



ఎస్ వి మోహన్ రెడ్డి రెడ్డి ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. కర్నూలు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అతి ముఖ్యమైన పండుగలో బక్రీద్ పండుగ కూడా ప్రత్యేక విశిష్టత కలదని చెప్పారు. ఇస్లాం మత



దైవదూత అయిన హాజరత్ ఇబ్రహీం (అ.స.) అల్లాహ్ ఆజ్ఞ మేరకు కుమారుణ్ణి బలి ఇవ్వడానికి సిద్దంగా కాగా అల్లాహ్ ఆజ్ఞతో తుంబా (పొట్టేలు) బలి అవడం జరిగింది. అందుకు గుర్తుగా అప్పటి నుంచి ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మైనారిటీ హుస్సేన్, నియోజకవర్గ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగ విందు వేడుకకు హాజరైన ఎమ్మెల్యే అర్థర్



- విందుకు హాజరైన అధికారులు, వైసీపీ నాయకులు

నందికొట్కూరు టౌన్, జూన్ 29, (మనం న్యూస్) : స్థానిక నందికొట్కూరు పట్టణంలో బక్రీద్ పండుగ పర్వదినాని పురస్కరించుకొని మున్సిపల్ వైస్-చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ వారి స్వగహం లో ఎమ్మెల్యే అర్థర్‌కు పట్టణ ప్రముఖులకు, అధికారులకు విందు ఏర్పాటు చేశారు.రబ్బానీ బ్రదర్స్ ఆహ్వానం మేరకు గురువారం



ఎమ్మెల్యే తోగూర్ అర్థర్ విందుకు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే అర్థర్ కు అల్-హజ్-హాజీ మహబూబ్ సాహెబ్, మున్సిపల్ వైస్-చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ సాదర స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే రబ్బానీ బ్రదర్స్‌కు ఆత్మీయ కౌగిలి తో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథి ఎమ్మెల్యే అర్థర్ కు విచ్చేసిన అధకారులకు, నాయకులు ముస్లిం సంప్రదాయ కరమైన రుచికరమైన వంటకాలతో విందు ను ఇచ్చారు. సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై ఎన్వి రమణ, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదల భవిష్యత్తుకు టీడీపీ భరోసా




- టీజీ భరత్

కర్నూలు సిటీ, జూన్ 29, మనం న్యూస్ : పేదల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45 వ వార్డు లేబర్ కాలనీలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి టిడిపి మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామన్నారు. కార్మికుల సమస్యలు టిడిపితోనే పరిష్కారం అవుతాయన్నారు. కర్నూల్ లో పరిశ్రమలు వస్తే స్థానికంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, కర్నూలులో తాను ఎమ్మెల్యే అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే టిడిపిని తప్పకుండా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కర్నూల్ ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నటువంటి తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్కసారి పనితీరు చూడాలని ఆయన ప్రజలను కోరారు. ఇక ప్రజల కోసం ఉచిత వైద్య పరీక్షలు చెపిస్తున్నట్లు భరత్ చెప్పారు. రూ. 3వేలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా చెపిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ మాణిక్యమ్మ, టిడిపి నేతలు, సుంకన్న, ప్రభాకర్, రమణ, లక్ష్మన్న, రవి, సుందర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జూటూరు నుంచి తత్తూర్ రంగనాథ స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించిన శ్రీ నాగ స్వామి



జూపాడుబంగ్లా, జూన్ 29, (మనం న్యూస్) : తొలి ఏకాదశి సందర్భంగా జూటూరు శ్రీ నాగ స్వామి జూటూరు నుండి తర్తుర్ వరకు పాదయాత్ర నిర్వహించి తత్తూరులోని రంగనాథ స్వామి దర్శన నిమిత్తం ప్రతి ఒక్క రైతు కుటుంబాలు బాగుండాలని ప్రతి ఒక్క రైతు పాడి పశువులతో పండంటి సంపదలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలు నింపుకొని సంతోషంగా జీవించాలని ఆయన పాదయాత్ర నిర్వహిస్తూ రంగనాథ స్వామి ఆలయంలోకి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అందరి రైతులు పాడిపంటలతో మంచి ఆరోగ్యంతో మంచి మంచి పంటలు పండిస్తూ సుఖసంతోషమైన జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్క ఏటా ఈ విధంగా తొలి ఏకాదశి నాడు పాదయాత్ర చేస్తానని ఈ దినము అదేవిధంగా పాదయాత్ర నిర్వహిస్తూ భక్తులతో పాదయాత్ర చేపట్టామని ఆయన తెలియజేశారు. తండోపతండాలుగా భక్తులు రావడం చాలా విశేషమని ఆయన తెలియజేశారు.



## కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న మోడీ




కర్నూలు సిటీ, జూన్ 29, మనం న్యూస్ : ఏఐటియుసి కర్నూల్ నగర జనరల్ బాడీ సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప సీనియర్ నాయకులు యెన్ మనోహర్ మాణిక్యం నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ మునెప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కొడుకు కడుపు కొడుతూ కార్పొరేట్ల కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పదం తీయడం ద్వారా ఈ దేశ జాతీయ సంపదని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా గౌరవ వేతనంతో వారి శ్రమను దోచుకుంటున్నారని ఎద్దేవ చేశారు. మరియు ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐటిసి నాయకులు ఈశ్వర్ టి రామాంజనేయులు కష్టారెడ్డి పురుషోత్తం ఈశ్వర్ రెడ్డి మల్లన్న కష్ణ హనుమన్న వెంకటేశం నర్సింలు హాజరు కావడం జరిగింది.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



గోనేగండ్ల, జూన్ 29, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తికి త్యాగానికి ప్రతికైన బక్రీద్ ఘనంగా జరుపుకున్నారు. అల్లా చూపిన మార్గంలో పయనించాలని, సాటి మానవుల పట్ల ప్రేమ దయా వంటి సద్గుణాలు కలిగి ఉండాలని మత పెద్దలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు హిందూ ముస్లింల మతసామరస్యానికి ప్రత్యేక గా వెలసిన కదర్ లింగ స్వామి దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గొనేగండ్ల తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోనూ పండగ వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోనేగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఏఎస్ఐ లు తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు పోలీసు బందోబస్తును అమలు చేశారు.

## ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్న బక్రీద్ పండగ



జూపాడుబంగ్లా, జూన్ 29, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని తంగడంచ మండ్లే తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా బక్రీద్ పండుగను, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంలో ముస్లిం సోదరులు బషీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పచ్చని పైరాలతో మన గ్రామాలు వెదజల్లాలని ప్రతి ఒక్క రైతుకు మంచి జరగాలని మంచి పంటలు రావాలని ఇలాంటి కల్మషాలు లేకుండా ప్రతి ఒక్కరూ భాయి భాయి అనుకొని ఇలాంటి కల్మషాలు లేకుండా ఉండాలని ప్రార్థనలు జరుపమని ఆయన తెలియజేశారు.

# పంజాబ్ కింగ్స్ సంచలన నిర్ణయం..

## ఆ విదేశీ ఆటగాళ్లకు గుడ్‌బై



హైదరాబాద్: ఐపీఎల్ 2023 సీజన్లోనూ పంజాబ్ కింగ్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్లో 6 మాత్రమే గెలిచిన పంజాబ్ కనీసం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో కొన్ని మ్యాచ్లకు దూరం కావడం.. స్టార్ ఆటగాళ్ల దారుణ వైఫల్యం పంజాబ్ విజయవకాశాలను దెబ్బతీసింది. 16 ఏళ్లుగా ఐపీఎల్ ఆడుతున్న పంజాబ్ ఒకే ఒకసారి ఫైనల్ చేరింది. ఆ తర్వాత పేరు మార్చుకున్నా.. కొత్త కోచ్లను తెచ్చుకున్నా.. కెప్టెన్లను మార్చినా ఆశించిన ఫలితాన్ని రాబట్టలేకపోయింది. కానీ టోర్నీ చరిత్రలోనే అత్యంత ఉత్కంఠ మ్యాచ్లు ఆడే జట్టుగా అభిమానుల మదిలో నిలిచిపోయింది. సునాయసంగా గెలిచే మ్యాచ్లను చేజేతులా చేజార్చుకోవడం.. గెలిచిన మ్యాచ్లో చివరి బంతి వరకు ఉత్కంఠగా ఆడటం పంజాబ్ శైలి. ఐపీఎల్ 2023 వైఫల్యంతో పంజాబ్ జట్టు అప్కమింగ్ సీజన్ కోసం ప్రణాళికలకు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. జట్టు వర్గాల ప్రకారం.. ఐపీఎల్ 2023 సీజన్ మినీ వేలంలో రూ.18.5 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సామ్ కరణ్ను కూడా వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సామ్ కరణ్తో పాటు నాథన్ ఎల్లిస్, మాథ్యూ షార్ట్ వంటి విదేశీ ఆటగాళ్లను వదులుకునేందుకు రెడీ అయ్యిందని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది డిసెంబర్లో ఐపీఎల్ 2024 మినీ వేలం జరగనుండగా.. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను పంజాబ్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారీ ధరకు కొనుగోలు చేసిన సామ్ కరణ్ దారుణంగా విఫలమయ్యాడు. 14 మ్యాచ్లో 10 వికెట్లు మాత్రమే తీసిన సామ్ కరణ్.. బ్యాటింగ్లో 13 ఇన్నింగ్స్లో 135.96 స్ట్రైక్ రేటుతో 276 పరుగులే చేశాడు. అతని వైఫల్యం టీమ్ విజయవకాశాలను దెబ్బతీసింది. సామ్ కరణ్ వల్ల పంజాబ్ బౌలింగ్ ప్రణాళికలు కూడా దెబ్బతిన్నాయి. ధావన్ గైర్హాజరీలతో జట్టును నడిపించడంలో కూడా సామ్ కరణ్ తడబడ్డాడు. మాథ్యూ షార్ట్ 6 మ్యాచ్లో 117 పరుగులే చేసి విఫలమవ్వగా.. నాథన్ ఎల్లిస్ 10 మ్యాచ్లో 13 వికెట్లే తీసాడు. ఈ వైఫల్యం నేపథ్యంలో ఈ ముగ్గురి ఆటగాళ్లను వదులుకునేందుకు పంజాబ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైన వేళ..

## గంగూలీ ఎమోషనల్ పోస్ట్..!



ప్రపంచ క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆశగా ఎదురు చూసిన వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది అక్టోబర్ 5న చివరి వరల్ కప్ ఫైనలిస్టులు ఇంగ్లండ్, న్యూజిల్యాండ్ పోరుతో ఈ టోర్నీ మొదలవుతుంది. భారత జట్టు అక్టోబర్ 8న చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్తో లీగ్లో తమ జర్నీ ప్రారంభిస్తుంది. అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారత్, పాక్ మ్యాచ్ అక్టోబర్ 15న అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. ఈ షెడ్యూల్ విడుదలవగానే క్రికెట్ ఫ్యాన్స్ తెగ సంతోషించారు. తమ ఫేవరెట్ జట్ల మ్యాచులు ఎప్పుడని క్యాలెండర్లలో మార్క్ చేసుకోవడం మొదలు పెట్టేశారు కూడా. ఈ క్రమంలోనే భారత్, పాక్ మ్యాచ్ జరిగే రోజున అహ్మదాబాద్లో ఉండేందుకు హోటల్స్ కూడా ఇప్పటి నుంచే బుక్ చేసుకుంటున్నారు. దీంతో ఈ సిటీలో హోటల్ గదుల ధరలు కూడా పెరిగిపోయాయట. ఇలాంటి క్రమంలో బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్ సౌరవ్ గంగూలీ ఎమోషనల్ పోస్టు పెట్టాడు. 'భారత్లో వరల్ కప్ కోసం ఎదురు చూస్తున్నా. కరోనా కారణంగా నేను ప్రెసిడెంట్గా ఉండగా వరల్ కప్ నిర్వహించలేకపోయా. ఈ వరల్ కప్ ఎంత గొప్పగా ఉంటుందని ఆసక్తిగా ఉన్నా. అద్భుతమైన వేదికలు, చక్కగా అలాట్ చేశారు. ఇన్ని వేదికలు ఉన్నాయని మరే దేశమూ గర్వంగా చెప్పుకోలేదు' అని గంగూలీ అన్నాడు. అలాగే ప్రపంచం అంతా గుర్తుంచుకునే రేంజ్లో ఈ టోర్నీని బీసీసీఐ నిర్వహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'ప్రపంచం మర్చిపోలేనంత గొప్పగా బీసీసీఐ ఈ టోర్నీ నిర్వహిస్తుంది.



# ఇంగ్లండ్ అభిమానుల గూబ గూయ్ మనేలా..!

లార్డ్స్: ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ దుమ్ము రేపుతున్నాడు. తనకు నచ్చిన.. అచ్చొచ్చిన ఫార్మాట్లో సెంచరీల మోత మోగిస్తున్నాడు. ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్లోనూ స్టీవ్ స్మిత్ శతకంతో చెలరేగాడు. 184 బంతుల్లో 15 ఫోర్లతో 110 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్కు అందించాడు. టెస్ట్ కెరీర్లో స్మిత్కు ఇది 32వ సెంచరీ కాగా.. అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న బ్యాటర్గా చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో ఆసీస్ దిగ్గజం స్టీవ్ వా(32) సరసన నిలిచాడు. అత్యధిక సెంచరీలు బాదిన జాబితాలో సచిన్ టెండూల్కర్(51 శతకాలు) అగ్రస్థానంలో ఉండగా.. జాక్వస్ కల్లీస్(45), రికీ పాంటింగ్(41) స్మిత్ కన్నా ముందున్నారు. ఈ తరం క్రికెట్లో స్టీవ్ స్మిత్ టాప్‌లో ఉండటం విశేషం. భారత్తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో సెంచరీ బాదిన స్మిత్ అదే జోరును కొనసాగిస్తున్నాడు. సౌతాంప్టన్ వేదికగా జరిగిన యాషెస్ తొలి టెస్ట్‌లోనూ స్మిత్ విఫలమైనా.. లార్డ్స్‌లో సెంచరీ బాది ఇంగ్లండ్ బౌలర్ల పాలిట సింహ స్వప్నంగా మారాడు. ముఖ్యంగా ఆ జట్టు అభిమానులకు తన ఆటతో గూబ గూయ్‌మనిపిస్తున్నాడు. స్మిత్ చెలరేగిన ప్రతీసారి ఇంగ్లండ్ ఆటగాళ్లు అతన్ని ఛీటర్ అంటూ అవమాన పరిచారు. 2019 యాషెస్ సిరీస్ సందర్భంగా కూడా బాల్ ట్యాంపరింగ్ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ ఇంగ్లండ్ అభిమానులు స్మిత్ను గేలి చేశారు. ఛీటర్ ఛీటర్ అంటూ ఘోరంగా అవమానించారు. కానీ స్మిత్ ఏనాడు వారి ఎగతాళికి రియాక్ట్ అవ్వలేదు. ఒక్కరిని కూడా పల్లెత్తు మాట అనలేదు. తన ఆటతోనే ఆ ట్రోలింగుకు బదులిచ్చాడు.

మనం సినిమా manamcinema

# HER : Chapter 1 ఫస్ట్ సింగిల్ లాంఛ్ డేట్ ఫైనల్




HER : Chapter 1 టాలీవుడ్ భామ రుహానీ శర్మ టైటిల్ రోల్లో నటిస్తోన్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ HER Chapter 1. శ్రీధర్ స్వరాఘవ్ రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ చిత్రం నుంచి ధీరే ధీరే లిరికల్ వీడియో సాంగును జులై 1న లాంఛ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ.. సాంగ్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సినిమా బండి ఫేం వికాస్ వశిష్ఠ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. జీవన్, రవి వర్మ, ప్రదీప్ రుద్ర, సంజయ్ స్వరూప్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డబుల్ అప్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌లో రఘు సంకురత్రి, దీపికా సంకురత్రి సంయు క్తంగా నిర్మిస్తున్నారు. డబుల్ అప్ మీడియా బ్యానర్‌కు ఇది తొలి సినిమా. ఈ చిత్రానికి పవన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన HER Chapter 1 టీజర్ అందరి అటెన్షన్ను తనవైపునకు తిప్పు కుంటోంది. ఈ చిత్రంలో రుహానీ శర్మ ఏసీపీగా కనిపించనుంది. 6 నెలల సస్పెన్షన్ తర్వాత ఏసీపీ రుహానీ శర్మకు ఉన్నతాధికారి ఒకరు ఓ యువతి మిస్టరీ డెత్ కేసును చేధించే పని అప్పగిస్తారు. ఆ కేసును రుహానీ శర్మ కేసు చేధించే క్రమంలో ఎలాంటి పరిణామాలు ఎదుర్కొన్నదనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో చెప్పాడు డైరెక్టర్. ఈ సినిమా ఆడియో హక్కులను సరిగమ సౌత్ దక్కించు కున్నట్టు ఇప్పటికే ఓ అప్‌డేట్ వచ్చిన విషయం తెలిసిందే.

## నేడే త్రివిక్రమ్-అల్లు అర్జున్

# కొత్త సినిమా ప్రకటన..?



AA22 సాధారణంగా కొన్ని మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబినేషన్లు ఉంటాయి. అలాంటి కాంబినేషన్లలో సినిమా వస్తుందంటే క్రేజ్ మామూలుగా ఉండదు. అలాంటి మోస్ట్ అవెయిటెడ్ కాంబోల్లో ఒకటి త్రివిక్రమ్ శ్రీనివాస్ -అల్లు అర్జున్. ఈ ఇద్దరి కలయికలో జులాయి, సన్నాఫ్ ఆఫ్ సత్యమూర్తి సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. బన్నీ త్రివిక్రమ్ కాంబోలో మూడో సినిమా రాబోతుందని ఇప్పటికే వార్తలు తెరపైకి వచ్చాయి. తాజాగా దీనికి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. అల్లు అర్జున్ 22వ సినిమా AA22 ప్రాజెక్టుగా రాబోతున్న ఈ మూవీ ప్రకటన నేడు ఉండబోతుందని తాజా సమాచారం. త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ 22గా వస్తున్న గుంటూరు కారం సినిమా షూటింగ్తో బిజీగా ఉన్నాడు. మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న గుంటూరు కారం మాస్ స్ట్రైక్ను ఇటీవలే విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్గా నటిస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు అల్లు అర్జున్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్లో నటిస్తున్నాడు. సుకుమార్ డైరెక్షన్లో తెరకెక్కుతున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇటీవలే కొత్త షెడ్యూల్ షూటింగ్‌లో జాయిన్ అవుతున్నట్టు కూడా తెలియజేసి మూవీ లవర్స్‌లో జోష్ నింపింది. త్రివిక్రమ్-బన్నీ కలయికలో వచ్చిన జులాయి చిత్రం మిక్స్డ్ టాక్ తెచ్చుకోగా.. సన్నాఫ్ ఆఫ్ సత్యమూర్తి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. మరి ఈ సారి రాబోతున్న సినిమా ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందోనని అప్పుడే లెక్కలేసుకోవడం మొదలుపెట్టారు సినీ జనాలు.

# అల్లరి నరేశ్ 62కి టైం ఫిక్స్




ఈ ఏడాది ఉగ్రం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ హీరో అల్లరి నరేశ్ . ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. ఇటీవలే అల్లరి నరేశ్ 61వ సినిమా గ్రాండ్‌గా హైదరాబాద్లో పూజా కార్యక్రమాలతో షురూ అయింది. ఈ చిత్రంలో జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా 62 చిత్రానికి సంబంధించిన వార్త బయటకు వచ్చింది.ఓ యువ దర్శకుడు నరేశ్‌కు స్క్రిప్ట్ వినిపించబోతున్నాడు. నేడు ఉదయం 10:08 గంటలకు నరేశ్, కొత్త దర్శకుడి సిట్టింగ్ ఉండబోతుందని కొత్త అప్డేట్ బయటకు వచ్చింది. నాంది తర్వాత సినిమాల ఎంపికలో రూట్ మార్చేసిన అల్లరి నరేశ్ ఈ సారి కూడా ఏదో కొత్త అంశంతో సినిమా చేయబోతున్నాడని ప్రీ లుక్తో తెలిసిపోతుంది. ఓ భవనంలో ట్రాక్టర్, బస్తాలు కనిపించడం ప్రీ లుక్లో చూడొచ్చు. ఇంతకీ ఆ దర్శకుడెవరనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. కాగా అల్లరి నరేశ్ 61వ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ మూవీని డెబ్యూ డైరెక్టర్ మల్లి అంకం డైరెక్ట్ చేస్తున్నాడు. చాలా రోజుల తర్వాత నరేశ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఈ చిత్రానికి అబ్బూరి రవి సంభాషణలు అందిస్తుండగా.. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. అల్లరి నరేశ్ నాంది, ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వంలో ఇప్పటికే మూడో సినిమా చేయబోతున్నట్టు కూడా ప్రకటించేశాడు. రానున్న రోజుల్లో ఈ మూవీకి సంబంధించిన వివరాలపై స్పష్టత రానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.